రామపాదసాగర్ ప్రాముఖ్యత: సర్ రామమూర్తి ప్రసంగం 3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316778

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 34 No. 7 TUESDAY 8th APRIL 1947 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao

భారత రాయబారితో సంప్రతింపుకుసంసిద్ధత ఇపిఫకిర్ ప్రకటన 1-వ పేజీ

భారత పారిశ్రామిక చరిత్రలో నవశకారంభము

"అధికార దత్తతలోపునే బెంగాల్ హిందూరాష్ట్రం ఏర్పాటు కావాలి"

విభజనోద్యమ నిర్వహణకై వలంటీర్ల చేర్చుటకు హిందూమహాసభ తీర్మానం

తారీకు, ఏప్రెల్ 4. బెంగాలురాష్ట్ర హిందూ మహాసభవారు. బెంగాలులోని హిందువుల స్వాంత ప్రత్యేక నివాసంగా బెంగాలు రాష్ట్రమును హిందువుల ప్రాంతముగా కొంత విభజించవలెననియు, యీ విషయమై బెంగాలు రాష్ట్రమంతటను తీవ్రప్రచారము చేయుటకై వాలంటీర్లను జూను 30 తేదీలోగా చేర్చవలెననియు, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేయవలెననియు, 1 లక్షమంది వాలంటీర్లను చేర్చవలెననియు, ఇందుకొరకైన కార్యసన్నాహముల నన్నింటిని డా॥ శ్యామ ప్రసాద ముఖర్జీగారు సాధించవలెననియు నిర్ణయించి అందుకొరకై ముఖర్జీగారికి అధికార మొసంగిరి.

"హిందూ బెంగాలు" అనే భాగమును ఏ విధముగా విడదీయ వలెనో దానికి హద్దుమేరలను నిర్ణయించుటకు వ్యవహార ప్రవీణులైనవారిని కొందరిని ఒక కమిటీగా నియమించవలెను. ఈ పరిహద్దులను నిర్ణయించుటకు రాజ్యాంగ పరిషత్తు వారొక కమిటీని ఏర్పాటుచేయవలెను. ఈ హిందూ బెంగాలురాష్ట్రమునకు ఉండవలసిన ప్రభుత్వవిధానమును కూడా యీ కమిటీ నిర్ణయించవలెను.

బ్రిటిషు గవర్నమెంటువారు తమ

(8 వ పేజీ చూడుడు)

పూనాలో జాతీయ రసాయన పరిశోధనాలయ స్థాపన

పారిశ్రామికులకు రాజగోపాలాచారిగారి విజ్ఞప్తి



భారతదేశమందలి పరిశ్రమలన్నింటికి ఉపకరింపగల జాతీయ రసాయన పరిశోధనాలయ శంకుస్థాపనోత్సవమును బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ గారు ఆదివారం పూనాలో జరిపిరి. ఉత్సవానికి శ్రీ రాజగోపాలాచారిగారు అధ్యక్షత వహించిరి. భారత పారిశ్రామిక చరిత్రలో నవశకం ఆరంభమైనదని చెప్పవచ్చును. ఈ సంస్థకు పారిశ్రామికులందరూ విరివిగా ధనసహాయం చేయవలసిందిగా రాజగోపాలాచారిగారు విజ్ఞప్తి చేశారు.

శంఖుస్థాపనోత్సవం.

పూనా, ఏప్రిల్ 6: నేడు పూనాలో పరిశ్రమ శాఖా సభ్యుడయిన శ్రీ రాజగోపాలాచారిగారి అధ్యక్షతన నేషనల్ కెమికల్ లాబరేటరీ (జాతీయ రసాయనిక పరిశోధనాలయం) శంకుస్థాపనోత్సవం జరిగింది. బొంబాయి రాష్ట్ర ప్రధాని అయిన బి. జి. ఖేర్ గారు శంకుస్థాపన చేశారు.

భారత దేశముయొక్క వివిధ కేంద్రాలలో ఇప్పుడు స్థాపించ బడుతున్న నేషనల్ లాబరాటరీ లన్నిటిలోకి ఈ రసాయనిక పరిశోధనాలయమే పరిశ్రమల దృష్ట్యా అత్యంత ప్రాధాన్యం వహించ మన్నదని సి. రాజగోపాలాచారి గారు అన్నారు. రాజగోపాలాచారిగారున్నూ, బి. జి. ఖేర్ గారున్నూ ఈ పరిశోధనాలయానికి దేశంలోని పరిశ్రమజీవులందరూ శక్తివంచన లేకుండా సర్వవిధాలా తోడ్పడ వలెనని విజ్ఞప్తి చేశారు. పాశ్చాత్య దేశాలలో పరిశ్రమలు లంక వేగంగా అభివృద్ధి కెందడానికి రసాయనికశాస్త్ర పురోగమనమే ప్రధాన హేతువని రాజగోపాలాచారిగారు అన్నారు.

నేడు జరిగిన శంకుస్థాపనోత్సవానికి బొంబాయి గవర్నర్ అయిన సర్ జాన్ కాల్విలీ శుభాశీర్వాద సందేశం పంపాడు. ఈ పరిశోధనాలయం దేశానికి అత్యంతము ఉపయోగకరం కాగలదనీ, బొంబాయి రాష్ట్రంలో అందులోనూ సంస్కృతికి ఆలవాలమై చిరకాల ప్రసిద్ధమైన పూనా నగరంలో ఈ లాబరేటరీని స్థాపించడం తనకు చాలా సంతోషకరమైన విషయమనీ గవర్నరు తనసందేశంలో తెలియజేశాడు. ఢిల్లీలోఉన్న కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చి లాబరేటరీస్‌కు ఆక్టింగు డైరెక్టరుగా పనిచేస్తున్న డా॥ ఎస్. సిద్దీకీగారు ఈ జాతీయ రసాయనిక పరిశోధనాలయానికి ప్రథమ డైరెక్టరుగా నియమింపబడ నున్నాడు. వైజ్ఞానిక శిక్షణపొంది తర్ఫీదైన 250 మంది

(2 వ పేజీ చూడుడు)

గాంధిజీ ఢిల్లీమకాం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 గాంధిజీ ఇక్కడ ఈమాసం 10 దాటిన తరువాత కూడా కొంతకాలం ఉంటారని వారి మకాములో విచారింపగా తెలుస్తున్నది. ఏప్రిల్ 13 జలియన్ వాలాబాగ్ దినము కనుక ఆ రోజు గాంధిజీ ఉపవాసం ఉంటానికి నిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది.

పంజాబు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కిచులూగారూ, మరి కొందరు పంజాబు నాయకులు ఈ రోజు గాంధిజీని కలుసుకొని దీర్ఘంగా సంభాషించారు. పంజాబ్ లో మంత్రివర్గనిర్మాణం, ఆ రాష్ట్ర విభజన, ఇటీవలి మతకలహాలను గురించి వీరు మాట్లాడినట్లు తెలుస్తున్నది.



రాజప్రతినిధి దంపతులతో లీగ్ అధ్యక్షుడు జిన్నాగారు

ఢిల్లీ రాజకీయ సంభాషణలు

లీగ్‌అధ్యక్షునితో వైస్రాయి రెండవసమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 ముస్లింలీగ్ అధ్యక్షుడు ఎం. ఎ. జిన్నాగారూ, ఆయన సోదరి మిస్ ఫాతీమా జిన్నా ఈ రాత్రి వైస్రాయి దంపతులతో విందారగించారు. ఇది వైస్రాయి జిన్నా ద్వితీయ సమావేశం. విందుఅయినతరువాత జిన్నాగారు వైస్రాయితో సంభాషించారు.

జిన్నాగారు లేవు తిరిగి వైస్రాయిని కలుసుకొంటారు. ఈ సమావేశం తరువాత కూడా మంగళవారం, బుధవారంకూడా జిన్నాగారు వైస్రాయినికలుసుకొంటారు,

"పాలాలమీద పిట్టల్ని తోలినట్టు బ్రిటిష్‌వారిని తోలివేశాం"

సర్దార్ పటేల్ ఉపన్యాసం

కరమ్‌సద్ (కైరాజిల్లా), ఏప్రిల్ 6: తాత్కాలిక ప్రభుత్వ గృహశాఖాసభ్యుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు అనేక సంవత్సరాల తరువాత మళ్లీ మొన్న తన జన్మస్థానమైన కరమ్‌సద్ నగరానికి వెళ్లాడు; ఈ సందర్భంలో కరమ్‌సద్ పౌరులు భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకై ఆయన చేసిన అపారసేవను, ఆత్మత్యాగాన్ని సంస్తుతిస్తూ ఒక స్వాగతపత్రం సమర్పించారు; భారత దేశం పటమూ, ఆ పటంలో పటేలుబొమ్మ కెక్కినటువంటి 72 తులాల సువర్ణపతకంకూడా ఒకటి ఆయనకు బహూకరించారు. ఒకానొక నగర వాస్తవ్యుడిచ్చిన విరాళం పెట్టి అక్కడ నిర్మించిన ఒక బాలికా పాఠశాలకు పటేలు ప్రారంభోత్సవం చేశాడు.

సర్దార్ వల్లభాయ్‌పటేలు స్వాగత పత్రానికి సమాధానమిస్తూ, తానుఢిల్లీ నుంచి బయలుదేరుతున్నప్పుడు కరమ్‌సద్ వస్తానని అనుకోలేదనీ, తన పురాతన స్నేహితులయొక్కమాట తీసివెయ్యలేక తానిక్కడికి వచ్చాననీ, చెప్పాడు. జన్మస్థానంలో సన్మానింపబడే సౌభాగ్యం తనకు లభించిందనీ, ఇంతటిగౌరవం మహనీయులైన మత ప్రవక్తలకు సైతం లభించడం అరుదనీ, పటేలుగారు అన్నారు.

"భారతదేశం స్వతంత్రమైపోయింది. రైతుపొలంలో వ్రాలిన పిట్టలను తోలివేసినట్టుగా, మనం ఈ బ్రిటిషువాళ్లను మన దేశంనుంచి తరిమివేశాము. కాని గాంధీ మహాత్ముడు స్వతంత్ర భారతదేశాన్ని నిర్మాణకార్యక్రమం అనే ఏ పునాదిమీదనైతే నిర్మించ గోరుతున్నాడో ఆపునాది ఇంకా పూర్తి కాలేదు. భారతదేశం తన నెదుర్కొంటున్న వివిధ సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తుందా అని మిగతా జాతులన్నీ ఆతురతతో నిరీక్షిస్తున్నవి. భారతదేశం తనఇల్లు తాను సరిచేసుకొని, ప్రపంచానికి తాము ఇచ్చిన పురాతన సందేశాన్ని తనకుమటుకు తాను ఎలా ఆచరణలో పెడుతుందో చూడాలని, యావత్ప్రపంచమూ ఎదురుచూస్తోంది. భారతీయ యువకులు నూతన భారతదేశాన్ని పునర్నిర్మించే బాధ్యతవహించాలి.

గ్రామసీమలలో సైతం ధనికవర్గమనీ దరిద్రవర్గమనీ, విభేదాలు తెచ్చిపెట్టి, కమ్యునిస్టులు కర్గపోరాటాన్ని ప్రేరికొల్పడానికి ప్రయత్నిస్తున్నారు. యువకులు దేశముయొక్క భవిష్యద్వ్యవస్థను నిర్మించి తీర్చిదిద్దాలి. వాస్తవిక సమస్యలను అవగాహన చేసుకొని పూర్వపు దాస్యదినాలు మళ్లీ ఎన్నటికీ తిరిగిరాకుండా వాటిని పరిష్కరించ వలాలి.

అమెరికా-ఫ్రాన్సుల ఐకమత్యం

జనరల్ డిగాల్ ప్రసంగం

స్ట్రాస్‌బర్గు, ఏప్రెలు 6. గత సంగ్రామములో అల్సేషును రక్షించుటకై యుద్ధములో మరణించిన 6 వేలమంది అమెరికను సోల్జరుల జ్ఞాపకార్థముగా స్ట్రాస్‌బర్గు నగరంలోని ఒకపాదిరీ గుడిలో ఒక శిలా శాసనమును జనరల్ డిగాల్‌గారు నేడు ప్రతిష్ఠించిరి. వేలకొలది జనులు సమావేశమైరి. ఫ్రాన్సులోని అమెరికనురాయబారియగు జెఫర్సనుకాఫెరీగారుకూడావాజరైయుండిరి. ఈ సమావేశంలో ఆశిలా శాసనమును ఆవిష్కరణము చేయుచు జనరలు డిగాలీగారు యిలా ప్రసంగించారు

ప్రపంచమునకు మరొక మహాసంగ్రామ ప్రమాదం సంభవించే యెడల అమెరికాతో ఫ్రాన్సు ఏకీభవించినిలువబడునని ముందుగా యిప్పుడే వెల్లడిచేయుచున్నాను. మానవ స్వాతంత్ర్యానికి భంగం కలిగినప్పుడు ఫ్రాన్సుకు అమెరికాకు ఏకవిధంగానే ఆత్మప్రబోధం కలిగి ఆధర్మ నిర్మూలనమునకు పూనుకొనడమగును. ప్రపంచం అంతా ఇప్పుడు నడిచేరస్తా సవ్యంగా చమముగా లేదు. ఆకాశంకూడా నిర్భయంగా లేదు. కనుక అనేకజాతుల రక్షణకోసం 4 అగ్ర రాజ్యాలవారు పూనుకొని నిర్వహించవలసిన బాధ్యత చాలా ఎక్కువైనది.

భారతీయుల నెవరినీ తామ్ద్వేషించుటలేదని ఇపిఫకీర్ ప్రకటన

భారతరాయబారితో రాజీసంభాషణలు జరుప సరిహద్దుజాతుల సంసిద్ధత

పెషావర్, ఏప్రిల్ 6: సరియైనట్టి భారతప్రభుత్వ రాయబారితో భారతదేశమునకు, తమకు సంబంధించిన విషయముల చర్చించి ఒక సమాధానమునకు వచ్చుటకు తను సంసిద్ధతను తెలుపుతూ ఇపిఫకీర్ గారొక ప్రకటనచేశారు. ఈప్రకటనను అచ్చువేయించి వెయ్యిప్రతులను సరిహద్దు ప్రాంతాల్లో పంచినారు. సరిహద్దుప్రజలు ఏ విధంగా నడచుకొనవలసింది ఈప్రకటనలో ఇపిఫకీర్ సూచించారు. భారతదేశంలోని ఏరాజకీయపక్షంతోనూ తమకు విరోధం లేదని వీరి ప్రకటనలో స్పష్టంచేశారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది: పావన హిందుస్థాన్, వజీర్‌స్థాన్‌ల నుండి బ్రిటిషువారిని పంపివేయగలిగినంత బలాన్ని కాంగ్రెస్ పొందినట్లు ఈమధ్య నే విన్నాము. అకారణంగా వారు సరిహద్దు ప్రజలతో తమకూ సంబంధించిన విషయముల పరిష్కరించుకొనే నిమిత్తం సరిహద్దు ప్రజలతో రాయబారములు జరుప సంకల్పించిఉన్నట్లుకూడా విన్నాము. అదే వాస్తవమైతే సరియైనట్టి భారతరాయబారితో సమాధానపడుటకు మేము సిద్ధంగా ఉన్నాం. అలాంటి ఏర్పాటులేకుండా ఏ ఒడంబడికా ఎవరినీ బంధింపజాలదు. వేళనకా పాళనక బ్రిటిషువారు మమ్ములను మోసగిస్తూ వచ్చినారు. ఇకముందట ఇలాంటి మోసాలకు, కపట నాటకాలకు ఆహుతికాజాలము.

"మా మత హక్కుల నిలుపుకొనుటకు మా ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకు ఆదినుంచి మేము బ్రిటిష్ వారితో పోరాడుతూఉన్నాం. మా కార్యక్రమాన్ని హర్షించే వారెవరైనా మా స్నేహానికి పాత్రులౌతారు. ఏ భారతీయుని యెడల మాకు ద్వేషభావములేదు. హిందుస్థాన్, వజీర్‌స్థాన్ ప్రజలమధ్య అనుమానాలను, అవిశ్వాసాలను కలిగించిన బ్రిటిష్ వారే మనకు అసలు శత్రువులు గనుక బ్రిటిషు వారు సాగించే మాటు పనులకు మనం ఏవిధంగానూ సహాయపడరాదు."



కేంద్రప్రభుత్వ ఆహారశాఖా సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారితో ఇండోనీసియా ప్రధాని డాక్టర్ షరీయార్ సంప్రతింపులు. రాజేంద్రప్రసాద్‌గారికి ఎడమవైపున కూర్చున్నది డాక్టర్ షరీయార్ పత్ని.

స్వతంత్ర భారతదేశంలో అల్పసంఖ్యాకుల హక్కులకు రక్షణ

రాజ్యాంగపరిషత్తు ఉపసంఘ సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: ప్రజాప్రతినిధి పరిషత్తువారు 'ప్రాథమిక హక్కుల కమిటీ' నొకదాని నేర్పరిచియుండిరి. ఇది మైనారటీల సలహాసంఘముయొక్క ఉపసంఘము. దీనికి రాష్ట్రపతి ఆచార్య కృపాలనీ అధ్యక్షుడు. ఈ ఉపసంఘము ఈ మాసారంభమున సమావేశములు జరిపి తాత్కాలికమైన ఒక నివేదికను తయారుచేసిరి. ఈ నివేదికలో ఆస్తిహక్కుల గారంటీ చేయుట, అస్పృశ్యతను సంపూర్ణముగా రద్దుచేయుట, న్యాయశాస్త్రరీత్యా అందరికి సమానత్వమొసంగుట, వాక్‌స్వాతంత్ర్యము, సంఘములుగాచేరుస్వాతంత్ర్యము ఉత్తర ప్రత్యుత్తరములు చేయు స్వాతంత్ర్యము, సార్వజనిక నియోజనాధికారము, రహస్య ఎన్నికలు, ప్రభుత్వమును మార్చు అధికారము ముఖ్యసూచనలై యున్నవి.

ప్రాథమిక హక్కుల ఉపసంఘము ఏప్రిల్ 14, 15, 16 తేదీలలో సమావేశమై ముసాయిదాను సవరించి ధృవపరిచెదరు. అనంతరము వారు దానిని ఏప్రిల్ 21 తేదీన సర్దార్ పటేల్ అధ్యక్షుడుగా నున్న ప్రధాన సలహాసంఘమునకు సమర్పించెదరు. ఈ కమిటీ దాని నింకను చర్చించెదరు. ఈ కమిటీవారు మార్చిన నివేదికను ప్రజాప్రతినిధి పరిషత్తువారు ఏప్రిల్ 28 తేదీన చర్చించి ఆమోదించెదరు. ఈ కమిటీ నివేదిక చాలాముఖ్యమైనదిగానుండునని, ప్రజాప్రతినిధి పరిషత్తు తయారుచేయు రాజ్యాంగ విధానము క్రిందికి వచ్చుకోటానుకోట్ల ప్రజలకు దివర్తించునని చెప్పుచున్నారు. ఈ సంఘసభ్యులలో సుప్రసిద్ధన్యాయశాస్త్రవేత్తలు, ప్రజాహితజీవులుకలరు. రాజ్యాంగ విధానముద్వారా ప్రజలకు చేకూరు హక్కులకు యెవ్వరు భంగము కలిగింపకుండా నివేదికలో యేర్పాట్లు చేయబడినవి. ఎవ్వరిహక్కులకైనను భంగము కలిగిన యెడల వారు న్యాయశాస్త్రరీత్యా పరిహారము పొందవచ్చును.

కమిటీవారు విచారించిన యితర విషయములలో సాంకేతికమైనట్టి, కష్టమైనట్టి సమస్యలు కలవని తెలియుచున్నది. కొన్నిహక్కులనైతికసూత్రములుగానున్నవి వ్యక్తుల హక్కుల పట్టికయొక టి తయారుచేయబడినది.

ఈ పట్టికలో హెబియస్ కార్పస్, మాండస్ మున్నగునవి కలవు. ఇదివరలో భారతీయులు అవలంబించుచుండినహక్కులను ఇంగ్లండులోని హక్కులను జోడించి ఈ పట్టిక తయారు చేసినట్లున్నది.

మే 16 తేదీ అమాత్య పథకము ననుసరించి శాసన పూర్వకముగా ఈ సంఘము యేర్పరుపబడినది. ఈ సంఘ ప్రాముఖ్యమును బ్రిటిషు ప్రభుత్వమువారు అమాత్య రాయబార సభ్యులు అంగీకరించి యుండిరి. ఫిబ్రవరి 20 తేదిన ప్రకటనపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు ఈ కమిటీ చేసిన పనిని వారు మెచ్చుకొని యుండిరి.

హిందూస్థాన్ కోఆపరేటివు ఇన్‌సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

బెజవాడ బ్రాంచి.

అడ్రెసు మార్పు

సొసైటీయొక్క బెజవాడ బ్రాంచి ఆఫీసు తన స్వంత భవనముల లోనికి అనగా బెజవాడ గవర్నరుపేటలోని రాజగోపాలాచారి వీధి, 20/36 లోనికి మార్చబడిన దని తెలియజేయుటకు సంతసించుచున్నాను.

పోస్టల్ అడ్రెస్ మారక అట్లే యుండును.

పోస్టు బాక్సు నెం 12,
బెజవాడ.

ఆ భవనములు హిందుస్థాన్ బిల్డింగ్సు అని పిలువబడును. అన్నియుత్తర ప్రత్యుత్తరములు పైఅడ్రెసుకు పంపవలెను.

ఐ. కె. రాయి,
బెజవాడ బ్రాంచి మానేజరు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ చైత్ర బ॥ తృతీయ
1947 సం॥ఏప్రిల్ 8 మంగళవారం
మం॥తృతీయ రా॥9-57॥నా॥రా॥2-41 వర్జ్యం ఉ॥ 7-0 ల 8-48 వ.
బ॥ చవితి ఏప్రిల్ 9 బుధవారం
బు॥ చవితి రా॥ 11-32॥నా॥ తె॥4-56॥వర్జ్యం ఉ॥ 7-8 ల 8-48 వ.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ చైత్ర బ॥ తృతీయ
మంగళవారము

ఆంధ్రమహాసభ తీర్మానము

మిగిలిన అంశము లెటులున్నప్పటికీ, నూతన రాజ్యాంగము వచ్చులోపల ఆంధ్రజిల్లాలను ఉపరాష్ట్రముగా ఏర్పరుచవలెనని సూచించుటవల్ల శనివారముఆంధ్ర మహాసభ చేసిన తీర్మానము ఆ క్రిందటిదినము కార్యవర్గముచేసిన తీర్మానముకన్న కార్యసిద్ధికి అనుకూలముగ నున్నది.

ప్రథమమున శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారంటివారు, "నూతన రాజ్యాంగంతో బాటు కనుక ఆంధ్రరాష్ట్రం అమలులోకి రాకపోయిన చెన్నరాష్ట్రంనుండే గాక, భారత యూనియన్‌నుండి కూడా విడివడి సర్వతంత్ర స్వతంత్రప్రజాస్వామిక ప్రభుత్వము నేర్పరుచుకొనఆంధ్రులు దృఢనిశ్చయులై యున్నారు"నుహెచ్చరికను చేయుతీర్మానమును ప్రతిపాదించుట అనేకులకు ఆశ్చర్యమును కలిగింపక మానదు. ఆంధ్రరాష్ట్రనిర్మాణోద్యమము ప్రపంచదృష్టిలో దూషణకారణమగుటకు ఇంతకన్న శీఘ్రమార్గము లేదు. పాకిస్థాన్‌కు, ఆంధ్రరాష్ట్రమునకు ఎవ్విధమైన పోలిక లేదనుచూ, నూతనరాజ్యాంగముక్రింద రాష్ట్రము రాకపోయిన, పాకిస్థాన్ పథమునే అనుసరింపదలచినట్లు ఆ తీర్మానము తెలియజెప్పినది. అలా తెలుపుటలో ఎవరిని బెదరించుటో ఆ తీర్మానకర్తలకూ, బలపరచిన వారికే బోధపడవలసి యున్నది. అఖండభారతదేశమునకు ఎవరో ప్రాకులాడుచున్నట్లును, వారికి ఈ హెచ్చరిక చేసిన, ఆ పనినంతనూ వదలి ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు తక్షణము ఉపక్రమించెదరని వారి యుద్దేశము కాబోలు! అఖండ భారతవర్ష విషయమున ఆంధ్రులకు ఎట్టి సందర్భములోనైనా బాధ్యత లేదని అనుట సక్రమమైనదా కాదా అని వారికి స్ఫురించినట్లు లేదు.

తీర్మానములోని ఆ భాగమును తొలగించవలెనని ప్రతిపాదించిన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు, వారి ననుసరించినవారుఅభివందనీయులు. అది అంగీకరింపబడుట సంతోషప్రదమే. కాని శ్రీవెంకటరంగయ్యగారి సవరణకూడ అంతఘనమైనదిగ లేదు.

రాజ్యాంగ పరిషత్తు, బ్రిటిషుపథకము ననుసరించి ఏర్పడినది గాని స్వతంత్ర భారత ప్రభుత్వ ఆధిపత్యమున, ఏర్పడినది కాదు. ఆ పథక పరిమితులకు లోబడి రాజ్యాంగ నిర్మాణము జరుపవలసియున్నది. కార్యక్రమ విధానమును నిర్ణయించుటయందు కూడ పథకనిర్మాతల ఉద్దేశమునకు మించి వ్యవహరించుటకు వీలులేదని, రాష్ట్రవర్గీకరణకు సంబంధించిన అంశముపైన డిశంబరు 6 న బ్రిటను చేసిన ప్రకటన వెల్లడిచేసినది. అట్టి సందర్భములో పథకముద్వారా ఆంధ్రరాష్ట్రనిర్మాణము ఎంత శీఘ్రముగ సాధించ సాధ్యపడునో అంత శీఘ్రముగ సాధించుటకు పరిషత్తు ఆంధ్రసభ్యులు కృషిచేయుచుండ, నూతన రాజ్యాంగములో ఆంధ్రరాష్ట్రనిర్మాణము కాకపోయిన వారు పరిషత్తునుండి రాజీనామా నివ్వవలెననుట అంత సమంజసము కాదనవలసియున్నది. అమాత్య పథకముద్వారా సాధ్యము కాని దానికి వారు రాజీనామా నిచ్చినను ప్రయోజనములేదు. అయినా రాజీనామానిచ్చి ఎవరిని నిరసించినట్లు! బ్రిటిషు ప్రభుత్వమునా! లేక మిగిలిన పరిషత్తు సభ్యులనా! ఏ వైఖరికైతే ముస్లిములీగును నిరసించితిమో, అదేవైఖరిని అవలంబించమని ఆంధ్రసభ్యులను శ్రీ వెంకట రంగయ్యగారి సవరణ కోరుచున్నది. తన వ్యాఖ్యానమును అంగీకరించలేదని లీగు పరిషత్తును బహిష్కరించినది. తాము కోరినది రాలేదని ఆంధ్రసభ్యులు రాజీనామానివ్వవలెనని వారి సవరణ కోరుచున్నది. సూక్ష్మముగ పరిశీలించిన ఏ ప్రమాదమును మనస్సునందుంచుకొని తాము ప్రథమ తీర్మానములోని భాగమును ఉపసంహరింపమని కోరిరో, అదే ప్రమాదము తిరిగి పరోక్షముగ రాజీనామాల మూలముగ ప్రత్యక్షము కాగలదు. రాజీనామాలనిచ్చి ఆంధ్రరాష్ట్ర రాజ్యాంగమును నిర్మించమనెదరా?

అయినా అసలు రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమము పూర్తిగాకమునుపే బ్రిటిషువారు అధికారము వప్పగించుట జరిగిన ఇప్పటి పరిషత్తు పూర్తిగ మారిపోవచ్చును. లేక జవహర్‌లాల్ నెహ్రూ అనిన మరొక పరిషత్తు రావచ్చును. అది భాషాసూత్రముల ననుసరించి రాష్ట్రముల నిర్మింపక తప్పదు. అధికారము రాష్ట్రప్రభుత్వములకు వప్పగించెదమని ఫిబ్రవరి 20 ప్రకటన సూచించినది, సర్వపక్ష ప్రాతినిధ్యముగల పరిషత్తు రాజ్యాంగమును నిర్మించి దానిప్రకారము కేంద్ర ప్రభుత్వము ఏర్పడని పక్షములో తప్ప మరితర పరిస్థితిలో కాదు.

నూతనరాజ్యాంగముతో బాటే ఆంధ్రరాష్ట్రనిర్మాణము జరుగవలెనన్న, మహాసభ తీర్మానము సూచించినట్లు ఆ రాజ్యాంగము వచ్చేలోపుగనే ఆంధ్రజిల్లాలకు సంబంధించిన ప్రభుత్వమును, పరిపాలనను విడదీసి ఉపరాష్ట్రమును ఏర్పరుచవలెను. అది జరిగిన, నూతన రాజ్యాంగము ద్వారా ఆంధ్రరాష్ట్రము అమలులోకి రాగల అవకాశము కలదు. మత సంబంధమైన అంతర్యుద్ధమును నిలుపుటకు కాంగ్రెసు కార్యవర్గము పంజాబును విభజింపవలసినదిగ కోరినది. బెంగాలు విషయమున ఇంకనూ అభిప్రాయమును తెలుపలేదు. చివరివరకూ దీని విషయమై కాంగ్రెసు పట్టుపట్టునో లేదో చూడవలసియున్నది. కాని ఆంధ్రమహాసభ ఆంధ్రజిల్లాలను ఉపరాష్ట్రముగా తక్షణము ఏర్పరుపవలసినదని ఉద్ఘాటించుట ఉచితము. కాని దాని ఏర్పాటు కార్యభారము కూడ ఆంధ్ర మహాసభయే వహించవలసియున్నది. కాంగ్రెసు ప్రస్తుతము ఒకవంక బ్రిటనునూ, రెండవవంక లీగునూ ఎదుర్కొనవలసియున్నది. ఆ రెంటిని వదలి మరొక అంశముపైని మనస్సును మరల్చుననుటకు వీలులేదు. ఉపరాష్ట్ర నిర్మాణము రాజ్యాంగ పరిషత్తుకు ప్రసక్తి లేనే లేదు. ప్రస్తుతము దాని నిర్మాణము ఇండియా మంత్రి ద్వారా జరుగవలసియున్నది. ఇండియా మంత్రి అందుకు పూనుకొనునట్లుగ ఆంధ్ర మహాసభ చేయవలసియున్నది.

అలాకాక, కాంగ్రెసు సాధించవలెనన్న కాంగ్రెసు సూచించిన మార్గమును అవలంబించవలసియున్నది. అంతేకాని కాంగ్రెసును ఆంధ్రమహాసభ నిర్ణయించిన కార్యవిధానమునుగాని, సత్యాగ్రహ ఉద్యమమును అమలుజరుపమని గాని కోరుటవల్ల ప్రయోజనము లేకపోవుటేగాక మహాసభ గౌరవమునకు ప్రతిపక్షు భంగము. అదీగాకమహాసభ కాంగ్రెసుప్రభుత్వమునకు వ్యతిరేకముగా ఉద్యమమును లేవదీయ సంకల్పించుట ఉచితమే మో ఆలోచించవలసియున్నది.

నవశకారంభం

(1 వ పేజి తరువాయి)

పరిశోధకులు నిద్దీక్కీగారి కీకార్యనిర్వహణలో తోడ్పడతారు. ప్రభుత్వానికి పరిశోధనాలయ నిర్మాణానికీ సజ్జీకరణకూ, దాదాపు 40 లక్షల రూపాయల ప్రారంభ వ్యయం అవుతుంది. దరిమిలాను సాలీనా 10 లక్షల అయినా ఖర్చు పెట్టవలసి ఉంటుంది. కట్టడాల నిర్మాణం రెండు నెలలో ప్రారంభమౌతుంది. పూనాలో నేడు జరిగిన నేషనల్ కెమికల్ లేబరేటరీ శంకుస్థాపనోత్సవ సందర్భాన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ సందేశం అంపాడు:

భారతదేశానికి విజ్ఞాన పరిశోధనాభివృద్ధి దృష్ట్యా ఈ జాతీయ రసాయనిక పరిశోధనాలయస్థాపనఅత్యంతమూసంప్రధానమైన సంఘటన. రాసాయనిక పరిశోధనే జాతీయ పరిశ్రమాభివృద్ధికి పునాది. శ్రీ రాజగోపాలాచారిగారి అధ్యక్షతన నేడు శంకుస్థాపన జరిగిన ఈ నూతన పరిశోధనాలయం మన వస్తుసంపదయొక్క అభివృద్ధికి సర్వతోముఖంగా సాయపడగలదని విశ్వసిస్తున్నాను. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చివారి ఆధ్వర్యాన దేశంలో పరంపరగా స్థాపించబడుతున్న ఈ జాతీయ పరిశోధనాలయాలవల్ల భారత వైజ్ఞానికులకు మన దేశముయొక్క ప్రజానీకాన్ని ద్రవ్య, ఆర్థిక, సాంఘిక, దాస్యంనుంచి విమోచిత మొనర్చి ఉద్ధరించడానికి అపూర్వమైన అవకాశం లభించింది. భారతీయ వైజ్ఞానికులు అందరూ స్వార్థరహితులైన ఒక సేవకబృందంగా ఏర్పడి, ఈ అవకాశం వినియోగించుకోగలరనీ, ప్రజానీకముయొక్క ఆర్థిక దాస్యవిమోచనకై దృఢసంకల్పంతో నిరంతరం కృషి చేయగలరనీ ఆశిస్తున్నాను. శాస్త్రపరిశోధనయెడ తగినంత శ్రద్ధ వహించకపోవడంవల్లనే మనదేశంలో పరిశ్రమలో ఇంత వెనకబడిఉన్నారనీ, మన పరిశ్రమలన్నీ యంత్రసామగ్రికి పరికరాలకు విదేశీయ కాంతానాలమీద ఆధారపడవలసి వస్తున్నదనీ శ్రీ సి. రాజగోపాలాచారిగారు అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. శాస్త్రపరిశోధనమీద పెట్టిన పెట్టుబడి ఎన్నటికీ వ్యర్థంకాదనీ, అయితే పెట్టుబడిమీద వెంటనే లాభాలు రావాలని అడగడం అయుక్తమనీ, రాజగోపాలాచారిగారు అన్నారు. పరిశ్రమదారులందరూ ఇటువంటి జాతీయ పరిశోధనాలయాలకు శక్తి వంచనలేకుండా ద్రవ్యసహాయం చేయాలని, ఆయన విజ్ఞప్తిచేశాడు. "అణువుల వల్ల ఉపయోగం ఉంటుందని కొంతకాలం కిందట ఎవ్వరూ కలలోనైనా ఊహించి ఉండలేదు; కాని ఆనాడు ప్రతిఫలాపేక్ష లేకుండా సాగించిన పరిశోధనల వల్లనే ఈ నాడు ఆటంబాంబు నిర్మాణం సాధ్యమైంది.

సిద్ధాంతప్రాయంగా ఉన్న ఒక స్వాప్నికసూత్రం ఈ నాడు ఆచరణసాధ్యమైంది; అయితే ఈ ఒక్కకలమాత్రం కలగానే ఉంటేనే బాగుండిపోయేదేమో!

మన భావిజీవనోన్నత్యానికి పరిశోధనాలయం ఒక చిహ్నమని, బి. జి. ఖేర్‌గారు అన్నారు. కేవలం ఒక్క ప్రభుత్వ సహాయంవల్లనే వైజ్ఞానిక పారిశ్రామిక పురోగమనం సాధించడం అసంభవమనీ, పారిశ్రామికులుకూడా శక్తివంచన లేకుండా సర్వవిధాలా తోడ్పడాలనీ ఖేర్ గారు హెచ్చరించారు. ఈ పరిశోధనాలయాలలో భారతీయ వైజ్ఞానికులు ప్రకృతి నియమాలను ప్రకృతి సత్యాలను పరిశోధించి భారతజాతియొక్క ఐహిక ఆధ్యాత్మిక ఉద్ధరణకు తోడ్పడగలరని ఆశిస్తున్నాననీ, ఆయనఅన్నాడు. విజ్ఞానాన్ని నిత్య జీవితంలో ఉపయోగపడేటట్లుగా వినియోగించుకోవడ మెలాగో కనిపెట్టడమే ఈ పరిశోధనాలయాలయొక్క ప్రధానకర్తవ్యమనీ చెప్పాడు. విజ్ఞానంవల్ల ఇప్పుడు ప్రపంచానికి మేలుకంటే కీడే ఎక్కువ కలుగుతున్నదీ అంటే అది విజ్ఞానం యొక్క దోషంకాదనీ, విజ్ఞానం మంచికోసం వినియోగింప బడుతోందా లేక చెడుకోసం వినియోగించబడుతోందా అన్నది మనుష్యులయొక్క నైతిక ప్రకృతిమీద ఆధారపడిఉంటుందనీ ఖేర్ గారు అన్నాడు.

ఈ రసాయనిక పరిశోధనాలయం విశ్వవిద్యాలయాలకూ పరిశ్రమలకు మధ్య అనుసంధాతగా ఉంటుందనీ, విశ్వవిద్యాలయాలలో పరిశోధనలవల్ల కనిపెట్టిన ఫలితాలను పరిశ్రమలకు వినియోగపడేట్లు చూడడమూ, స్వయంగా పరిశోధనలు చేయడమూ ఈ పరిశోధనాలయం యొక్క కర్తవ్యమని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రిసెర్చి డైరెక్టర్ అయిన సర్ శాంతిస్వరూప్ భట్నాగర్ గారు అన్నారు.

కొత్తకొత్త ముడిపదార్థాలు కనిపెట్టి మన సహజసంపదను జీవితప్రమాణాభివృద్ధికి వినియోగించుకోవాలనీ ఈజాతీయ పరిశోధనాలయాల తోడ్పాటువల్ల భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానాన్ని అందుకోగలదని ఆశిస్తున్నాననీ భట్నాగర్ గారన్నారు.

"వాడవాడకు స్వాతంత్ర్యసందేశమును అందచేసిననాడే మనకు లక్ష్యసిద్ధి"

జాతీయవారోత్సవసభలో రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: జాతీయ వారోత్సవములకు ఉపక్రమణికగా నేటి ఉదయము కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు ఆచార్య కృపాలానీగారు ఛంగీవాడలో పతాకావందనోత్సవము జరిపిరి. ఈ ఉత్సవములో పండిత నెహ్రూ, మౌలానా అజాద్, శ్రీమతి అరుణ అసఫాలీ మున్నగు వారు పాల్గొనిరి.

రాష్ట్రపతి ఉపన్యసించుచు జాతీయ వారముయొక్క పరమార్థమును వివరించి చెప్పిరి. నిర్మాణ కార్యక్రమ ప్రాముఖ్యము నుద్ఘాటించిరి. కాంగ్రెస్ వాదులు నిర్వర్తింపవలసిన రెండు రకముల కార్యకలాపములలో అనగా పార్లమెంటరీ కార్యక్రమము, నిర్మాణ కార్యక్రమములలో పార్లమెంటరీ కార్యకలాపములు ఎన్నికలైన తరువాత ముగియుచుండెనని, పార్లమెంటరీ కార్యకలాపములకంటె యెక్కువ ముఖ్యమైన నిర్మాణ కార్యక్రమము ఎన్నికలైన తరువాతగూడ జరగవలసియున్నదని రాష్ట్రపతి చెప్పెను. కాంగ్రెస్ వర్కర్లు కానివారుకూడ సేవానిరతితో ఈ పని నిర్వర్తింప ముందుకు రావలెనని కోరిరి. కాంగ్రెస్‌వర్కర్లు మూడులక్షలు మాత్రమే యని ఆయన చెప్పుచు, ఈ కొద్దిమంది కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమమును అంగీకరించువారందరి తోడ్పాటులేనిది ఈ పని నిర్వర్తింప జాలరనిరి. భారతదేశస్థులు అడిగినదే తడవుగా వోట్లు నిచ్చుచుండిరి గాని, నిర్మాణ కార్యక్రమమును సాగింప నిష్టపడకున్నారనిరి.

భారతదేశమునుండి వెళ్లిపోవ బ్రిటిష్ ప్రభుత్వమువారు గావించుకొన్న నిర్ణయం విషయమై ప్రస్తావించుచు, బ్రిటిష్‌వారు యిప్పటికీ భారతదేశమునుండి వెళ్లకపోవచ్చునని భావించుట కారణములు లేవని సామ్రాజ్యము నిచ్చిన్నమగు కాలము వచ్చినదని విదేశీయ ప్రభుత్వంవారు ఈ దేశమునుండి సంఘటనల వొత్తిడివల్ల వెళ్ళుచున్నారు గాని యిష్టాయిష్టసారముగ వెళ్ళుట లేదని చెప్పిరి. "బ్రిటిష్‌వాళ్ళు వెళ్లిపోయినంత మాత్రమున స్వరాజ్యము సిద్ధింపదు. ద్రోవలోని అడ్డంకులు తొలగినంత మాత్రమున గమ్యస్థానము చేరితిమని యెవ్వరు పొరబడరాదు. భారతదేశమునకు నిజమైన స్వాతంత్ర్యము లభించుటకు యింకా చాలా కాలము పట్టును" అని ఆచార్యుడనెను.

రాష్ట్రీయ మంత్రివర్గముల స్థాపనవల్లను కేంద్రప్రభుత్వ స్థాపనవల్లను భారతదేశమునకు ముక్తికలుగదని ఆచార్యుడు చెప్పుచు 7 లక్షల గ్రామాలకు స్వాతంత్ర్య సందేశమును గొంపోవుటవల్లనే ముక్తి కలుగుననిరి. కాంగ్రెస్ పతాక అహింసకు చిహ్నమని, పరాన్నభుక్కులు, పెట్టుబడిదారులు వుండని వ్యవస్థకది చిహ్నమని ఆచార్యుడు ప్రవచించెను.

గాంధీజీ 24 గంటల ఉపవాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: నేడు జాతీయ వార ప్రారంభ దినమున, గాంధీ మహాత్ముడు 24 గంటల ఉపవాసము ప్రారంభించెను.

ప్రార్థనల యనంతరము గాంధిమహాత్ముడుపన్యసించుచు, నేటి సాయంకాలము హృదయావందకరంగా చేసిన బంగాళీ భజనను, రామ్‌రహీం, కరీంకృష్ణులపేర్లను జోడించి చేసిన సంకీర్తనమును సభాసదుల దృష్టికి దెచ్చెను.

ఈ భజన, సంకీర్తన జరుగుచుండగా నవఖాళీలో జరుగుచుండిన భజన, సంకీర్తనము నా దృష్టిపథమునకు వచ్చెను. అచ్చట అప్పుడప్పుడు యిట్టి సంకీర్తనము గావించుచుండిరి. గ్రామమునుండి గ్రామమునకు నడిచి వెళ్లునప్పుడు 'రామ్‌ధూన్' పఠించుచుండిరి. నేడు జాతీయవార ప్రారంభదినము ఉపవాసము చేయవలసినరోజు. మధ్యాహ్నము మూడుగంటలనుండి నాల్గుగంటలవరకు సూత్రయజ్ఞము జరిగెను. ఈ యజ్ఞములో కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు, అతని ధర్మపత్ని, పండిత జవహర్‌లాల్ నెహ్రూ మున్నగు నాయకులు పాల్గొనిరి. ఉపవాసము త్వరలోనే అంతమగును. కాని నేడు మనము తిరిగి గానించుచున్న ఆత్మసమర్పణఫలితంగా రామ్‌రహీముల దివ్యనామోచ్చారణలు, భజనముయొక్క సందేశము శాశ్వతముగా మన హృదయములలో చిత్రితములైన యెంత బాగుండును! కొంత మంది నన్ను దూషించుచున్నారు. 'గాంధి మహాత్ముడింత గొప్పవాడైనాడు! మనము వ్రాసిన ఉత్తరములకుగూడ ఆయన సమాధానమివ్వడు' అని కొందరు తలచుచున్నారు. 'పంజాబు తగులబడుచున్న సమయమున ఈయన ఢిల్లీలో సుఖముగా కూర్చున్నాడు' అని మరికొందరనుచున్నారు. ఎచ్చటనున్నప్పటికి అహోరాత్రములు వారి శ్రేయస్సుకే నేను కృషి చేయుచున్నానని వీరెట్లు గ్రహించగలరు? వారి కన్నీళ్ళను నేను తుడిచివేయజాలను. ఆపని భగవంతుడు మాత్రమే చేయగలడు. కాని పిలుపురుచ్చినప్పుడు నేను తుణమైనను ఆలస్యము చేయకుండా పంజాబు వెళ్లెదను. ప్రజలు పరస్పర ద్వేషభావ పూరితులై యుండుట, పగ సాధింపగోరువారుగా నుండుట నాకు దుఃఖము కలిగించుచున్నది. వీరు తమ హృదయములను శాంతింపజేసికొనవలెను. పవిత్రము చేసికొనవలెను. వారిట్లు చేయని యెడల అందరిని బలిగొను ప్రచండ అగ్ని జ్వాలలు దేశమంతటను ఆవరించును. మహాభారత యుద్ధఫలము సంస్మరింపుడు! ఈ కథ భారతదేశ చరిత్రకాదు. మానవుని చరిత్ర. దైవ ప్రకృతికి చిహ్నమగు రామ భక్తులకును, ఆసుర ప్రకృతికి చిహ్నమగు రావణాసురునికిని జరిగిన యుద్ధమిది. సోదరులగు పాండవులు, కౌరవులు పోరాడిరి. ఫలితమేమి? రావణుడు హతుడయ్యెను, కాని ఈ కథనంతటిని చెప్పుటకు మిగిలిన వారు జయించినవీడు గురు మాత్రమే. దేశస్థితి ఈవిధముగా నున్నది.

స్థితప్రజ్ఞులుకండు

ధీరులును చిరమిత్రులును నగు ఖ్వాజా అజ్మల్ మజీద్ మున్నగు జాతీయ మహమ్మదీయులు నేడు తన్ను చూడవచ్చిన విషయమై మహాత్ముడు ప్రస్తావించి యిట్లనెను. హిందువులకు, మహమ్మదీయులకు హృదయానుబంధ మేర్పడియుండిన పూర్వపు రోజులు మరల వచ్చిన యెడల యెంతబాగుండును. ఈనాడు బీహారులో హిందువులు జాతీయమహమ్మదీయులను చంపుచున్నారు. మహమ్మదీయులు ఇస్లామ్ అభిమానులగు హిందువులను చంపుచున్నారు. ఒక్కనిమిషమాగి మన మెక్కడికి కొట్టుకొనిపోవుచున్నామో ఆలోచింపుడు. మహమ్మదీయులు హిందువులను నాశముచేయగోరినను, హిందువులు వారిపై ద్వేషభావము కలిగియుండరాదని నేను ప్రార్థించుచున్నాను. మరణమున కెవ్వరు భయపడరాదు. మానవుడైనవాడు మరణింపక తప్పదు. కాని మందహాసముచేయుచు మరణించువారు నవ్యజీవితము నారంభించెదరు. నూతన హిందూస్థానమునకు వారు సృష్టికర్తలయ్యెదరు. భగవద్భక్తుడైనవాడు ఎట్లు జీవింపవలెను, ఎట్లు మాట్లాడవలెను, ఎట్లు చరింపవలెను అనువిషయము గీతయందలి రెండవ అధ్యాయం చరమశ్లోకములలో కానవచును. ఈ శ్లోకములను చదివి, వానిఅర్థమును అవగాహన చేసికొని, ఈ అర్థమును మననం చేయవలెనని కోరుచున్నాను. మన ఆశయములేవో, వానికి మనమెంత కొరవడియున్నామో అప్పుడు మీకు తెలియగలదు. స్వాతంత్ర్యము చేకూరనున్న సమయమున దానికి మన మర్హులమా? దానిని మనము రక్షించుకొనగలమా? అని మనము ప్రశ్నించుకొనవలెను.

హరిజనవాడలో గాంధీజీ సూత్రయజ్ఞం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: హరిజనవాడలో నేడు జాతీయవారోత్సవాల సందర్భాన సూత్రయజ్ఞం జరిగింది; గాంధీమహాత్ముడు, ఆచార్య కృపలానీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్, శంకర్ రావ్ దేవ్ ప్రభృతులు పాల్గొన్నారు.

కలకత్తా

కలకత్తా, ఏప్రిల్ 6: జాతీయవార ప్రారంభోత్సవదినాన కలకత్తాలో అనేక చోట్ల పతాకప్రతిష్ఠ, సూత్రయజ్ఞము, జాతీయవార ప్రాధాన్యాన్ని గురించి చర్చించడానికి ఇష్టాగోష్ఠి సమావేశాలు, జరిగినై. నిషేధాజ్ఞలు అమలుపరపబడిన చోట్ల బహిరంగసమావేశాలుగాని, ఊరేగింపులుగాని చేయవద్దని బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు సంఘకార్యదర్శి వివిధజిల్లా కాంగ్రెసు కార్యదర్శులకు సర్క్యులర్లు జారీచేశాడు. కాంగ్రెసుసంఘాలు తమకు నిర్మాణకార్యక్రమంలో ఎన్ని అంశాలను ఆచరణలో పెట్టడానికి సాధ్యమౌతుందో అన్ని అంశాలను అత్యంత శాంతియుతంగా అమలు జరపడానికి ఉపక్రమించవలెనని కూడా ఉత్తర్వు చేయడమైనది.

బొంబాయి

బొంబాయి, ఏప్రిల్ 6: విదర్భరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడైన బ్రిజ్‌లాల్ బిహానీగారు ఇవాళ ప్రొద్దున బొంబాయిలో జాతీయవారోత్సవాన్ని ప్రారంభిస్తూ త్రివర్ణపతాక జాతీయైక్యతకు సంకేతమని అన్నాడు. భారతదేశం స్వాతంత్ర్య ప్రాంగణాన్ని చేరుకుంటున్న సమయంలోనే, జాతీయైక్యతకు తీవ్రమైన ప్రతిబంధకం ఏర్పడిందనీ, జాతీయైక్యత సాధించడానికిన్నీ, జాతీయజీవితాన్ని పునర్నిర్మించడానికిన్నీ, సభికులు తమ యావచ్ఛక్తి యుక్తులను ధారపోయవలెననీ, బిహానీగారు ఉద్బోధించారు.

బొంబాయి తాలూకా కాంగ్రెసు సంఘాలుకూడా నేటి జాతీయ వారోత్సవాలను జయప్రదంగా నిర్వహించినవి. అనేక పేటలలో జాతీయపతాకము ఎగురవేశారు; సూత్రయజ్ఞంకూడా జరుగుతున్నది. అయితే, నగరంలో ఇప్పటికే సంక్షోభాలు జరుగుతూనే ఉన్నందున బహిరంగ సమావేశాలుగాని, ఊరేగింపులుగాని జరుపబడలేదు.

సూరత్

సూరత్, ఏప్రిల్ 6: జాతీయవార ప్రారంభోత్సవ దినాన సూరత్‌నగరంలో నగర కాంగ్రెసుసంఘం ఆధ్వర్యాన ప్రభాతఫేరీలు పతాక ప్రతిష్ఠ, పతాక వందనం జరిగినై.

ఖాదీయే మనకు శరణ్యము

శ్రీ కళా వెంకట్రావు ప్రసంగం

మదరాసు, ఏప్రిల్ 7: నిన్న సాయంత్రం పెరంబూరు భారతచరఖాసంఘం యాజమాన్యమున జాతీయ వారోత్సవం ప్రారంభిస్తూ రివిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు కాంగ్రెసు ప్రభుత్వం యిపుడు ప్రవేశపెట్టియున్నటువంటి ఫర్కాలలోనేగాక యింకా మరికొన్ని స్థలాలలో సయితం తీవ్రంగా ఖాదీఉత్పత్తి చేయు స్కీము అమలుపరచడ మగునని యు ఖాదీ ప్రోత్సహించడం ప్రస్తుత కాలానికి అనుగుణ్యమైనదికాదని విమర్శించువారే పొరపాటు చేస్తున్నారనియు చెప్పిరి.

ప్రార్థనానంతరం శ్రీ పి. ఆర్. టి. వారిగారు మంత్రిగారికి స్వాగతం తెలిపినాక శ్రీ వెంకట్రావుగారు ప్రసంగిస్తూ జాతీయ వారం పరమార్థమును నిర్మాణకార్యక్రమం ప్రాముఖ్యతను వివరించిరి. మదరాసు ప్రభుత్వం హరిజనుల ప్రతిబంధకాలను నివారించుటతో మాత్రమే తృప్తిచెందక వారల అభ్యున్నతికి అనేక స్కీములను తలపెట్టి యున్నారని వారు తెలిపిరి.

ఖాదీ ఉద్యమంగూర్చి శ్రీ వెంకట్రావుగారు ప్రస్తావిస్తూ యింకా యీలాచెప్పిరి. 1921 సం॥ విదేశీయ వస్త్ర బహిష్కరణము ప్రారంభమైనపుడు విదేశాలనుండి ఇండియాకు వస్త్ర దిగుమతులు రూ 55 కోట్లు తగ్గిపోయినది. ఈ ధనం మాంచెస్టరుకు పోకుండా బొంబై, అహ్మదాబాదు యిటీవల కోయంబత్తూరులలోని పెట్టుబడిదార్ల చేతుల్లోకి పోతూఉన్నది. పామరజనులకెట్టి లాభంలేదు. మిల్లులలో రూ 2000 పెట్టుబడితో పెట్టే ఒక మరకదురువల్ల పెట్టుబడిదారునికి నూరు రూపాయలు ఆర్జనము కలుగుచున్నది. దానియందు రూ 87 పెట్టుబడి దారునికి పోతున్నది.

కార్మికునికి రూ 13 మాత్రమే లభ్యమగుచున్నది. కాని చరఖావల్ల కలిగే లాభమంతా దానిమీద కష్టపడేవానికే లభ్యం కాగలదు కావున ఎన్నటికీ చరఖాయే మన దేశీయులకు శరణ్యమని వేరుగా చెప్పనవసరంలేదు. కృషీవలులు కార్మికుల అభ్యున్నతిని అభివృద్ధిపరచవలెనని మనం పూనుకొంటే గాంధీజీ సూచించిన ఖద్దరు పరిశ్రమను అభివృద్ధిచేయడంకంటే గత్యంతరంలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 1946-47 బడ్జెటులో గ్రామపునర్నిర్మాణ కార్యమునకు రూ 3 కోట్ల రూపాయలు ప్రత్యేకించినమా రూ 24 లక్షలు ఊరక పరిశీలనా పనులకే ఖర్చు అయినది. ఒక గజం గుడ్డ అయినా తయారు కాలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఖాదీ కార్యక్రమమును మిక్కిలి చురుకుగా నిర్వహింపదలచియున్నది. ఒక నెలకోజాలు గడువకముందే యిపుడు నిర్ణయమై యున్నటువంటి ఫిర్కాలలోనే గాక యింకా మరికొన్నిచోట్లలో సయితం ఖాదీ ఉత్పత్తి అత్యంత చురుకుగా సాగించడ మగునని నేడు నేను మీకు వాగ్దానం చేస్తున్నాను. ప్రజలు యీ స్కీము జయప్రదం కావటానికి తోడ్పడవలెనని కోరుతున్నాను అని శ్రీ వెంకట్రావుగారు అనిరి.

శ్రీ చిన్న అణ్ణామలై, శ్రీ ఏ. శే. చంద్రశేఖరన్ గార్లు కూడా ప్రసంగించిరి.

పారిశ్రామిక ప్రదర్శనము

తేనాంపేటలో హరిజన సహాయ పారిశ్రామిక ప్రదర్శనమునందు జాతీయవారం సత్యాగ్రహ దినమున 6 వ తేదీ శ్రీమతి అంబుజమ్మాళుగారు పతాకోత్సవంజరిపిరి. ఆంధ్రమహిళా కస్తూరిబా చేనేత పాఠశాల బాలబాలికలు నూలువడికిరి. శ్రీమతి దుర్గాబాయిగారు హింసూస్థానీలో ప్రసంగించుచు, స్వాతంత్ర్యోద్యమమున స్త్రీల స్థానంగూర్చి ముచ్చటించిరి. కె. బి. సుందరాంబాళుగారుజాతీయ గీతాలు పాడిరి.

ప్రధానిరెడ్డిగారు రాత్రిప్రదర్శనంచూడ వచ్చి శేవాగ్రాం కోర్టులో సూత్రయజ్ఞం చేస్తున్న స్త్రీలను అభినందించిరి. జాతీయ వారప్రారంభోత్సవోపన్యాసమొసంగుచు, హరిజన పారిశ్రామిక పాఠశాలను తోడ్పడగోరిరి. న్యా॥ కె. పి. లక్ష్మణరావుగారు, మదరాసు పెరిఫగూడ ప్రసంగించిరి.

రోజుకు 16000 గజాల నూలుతీసే రాట్నం

పూనా, ఏప్రిల్ 6: నూలుబట్టలపై కంట్రోలు రద్దుచేయవలసిందనీ, కాగితము కంట్రోలు సడలింప వలసిందని కోరుతూ మహారాష్ట్ర వాణిజ్యమండలి రాయబార వర్గం కేంద్రప్రభుత్వ పారిశ్రామిక సభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారికి ఒక విజ్ఞాపన అందజేశారు. రోజుకు పదహారు వేల గజాలనూలును తీయగల రాట్నాన్ని ఈ మండలి సభ్యులొకరు తయారు చేశారు. ఆ రాట్నాన్ని కూడా మండలివారు రాజగోపాలాచారిగారికి జూపించారు.

ప్రగతివెల్తురు పోయినవెంటనే దాని స్థానములో హింద్ లాంతరు ప్రవేశిస్తుంది. అది తనవలె అద్భుతంగా వెలవేరుస్తుంది. ఈలాంతరు నమ్మకంగా పనిచేస్తుంది. గాలికి ఆరిపోదు. దూరటానికి అందంగా వుంటుంది ప్రకాశవంతమైనకాంతిని వెదజల్లుతు యిది నమ్మకంగాను, సౌకర్యంగాను, వీలుగాను వుపయోగపడుతుంది.

పెర్లింగ్ యేజంట్లు:
మెసర్సు హింద్ యేజన్సీస్,
228, గోవిందప్పనాయక్ వీధి,
మదరాసు.

తయారుచేసినది:
ఇండియా స్టాండర్డ్ ఇండస్ట్రియల్ వర్క్సు లిమిటెడ్.
55/1, ధర్మతుల రోడ్, సాల్కియా, హౌరా.

విజయమైన గారడి అద్దము

స్త్రీయైనా సరే పురుషుడైనా సరే, యీ అద్దమునుండి మీరు కోరినదానిని తెలిసికొనవచ్చును. పోయినసొత్తు, పొగిరయున్నధనము, అనారోగ్యము నుండి కోలుకొనుట, మీ భవిష్యత్తు, దుష్టనక్షత్ర పీడవలన నుండి రక్షణ, మీ యుద్యోగం, నౌకరీ, వరిష్ఠ స్థానపోరవములు మున్నగు వానిలో విజయము, యీ అద్దము నుండి గ్రహించవచ్చును. మృగములైన మిత్రులను, బంధువులను చూడవచ్చును. మాట్లాడవచ్చును. మీకు ఎంత దూరస్థులైనా సరే-ఎఱుంగకపోయినా సరే- మీ ప్రియులను చూడవచ్చును. ఇంద్రజాలశాస్త్రానుగుణముగ ఈ అద్దము తయారుచేయబడినది. ఇది పని చేయునో, డబ్బు వాపసు చేయబడును. వెల రూ 3 ప్రత్యేకము రూ 5. తపాలాఖర్చులు ప్రత్యేకము. బాబులు యింగ్లీషులో మాత్రమే. 2 3 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE.
(A. P. M.) P. B. 61, LAHORE.

* రుక్మా ఆయింట్ *
(RUKMA OINT)

తామర, గజ్జి, దురద వగైరా సమస్త చర్మవ్యాధులపై గ్యారంటీగా పనిచేయును.

అడ్రసు:—రుక్మా డిపో, ఒంగోలు. (ఎం. ఎస్. ఎం. రైల్వే)
ఆంధ్రజిల్లాలలో అన్ని ముఖ్యమగు పట్టణములందు ఏజంట్లు కావలయును.

లిప్టన్ ఉత్సాహులు: 2

యజమానురాలు

మాయింటికివచ్చే అతిథులందరూ, నేను మంచి టీ యిచ్చినందుకు వేయి విధాల అభినందిస్తున్నారు. నేను కొంతకాలంనుంచి లిప్టన్స్ హిమాలయన్ బ్లెండ్‌తప్ప ఇంకేదీ ఉపయోగించటంలేదు. మా అతిథులు మొదటి పాలిటీని రుచిచూచి, పొందే ఆనందాతిశయాన్ని గమనిస్తూ ప్రశ్నల వర్షంతోపం ఎదురుచూస్తాను; ఆ ప్రశ్నలు వస్తవని నాకు తెలుసు. నేను అది హిమాలయన్ బ్లెండ్ అని చెప్పగా, లిప్టన్స్ మొత్తంమీద, చాలామంది జీవితపర్యంత మిత్రులను సంపాదించు కొన్నది. దానిఖరీదు కొంచెం ఎక్కువగా ఉన్నట్లు కనబడినా, దాని రకాన్నిబట్టి, వాడుకలో పొదుపుకావటాన్నిబట్టి దీర్ఘకాలంమీద ఆదిచౌక అయినదే అవుతుంది.

లిప్టన్స్
హిమాలయన్ బ్లెండ్
కోరిన డార్జిలింగ్ టీ

LTD 90 TE

క్రమంగా అఖిలాసియా మహాసభ చాలా శక్తివంతమైనసంస్థ కాగలదని అమెరికన్ పరిశీలకుని అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిలు 5: అంతర్జాతీయ వ్యవహారాల చర్చిసంఘం తరపున (చర్చెస్ కమిటీ ఆన్ ఇంటర్నేషనల్ అఫైర్సు) ఆసియా మహాసభకు ప్రతినిధిగా వచ్చిన రెవరెండ్ గార్లాండ్ ఇవాన్ హాప్‌కిన్సు ఈ సమావేశాన్ని గురించి తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ ఇలా అన్నాడు:- "ఇకముందట అఖిలఆసియా మహాసభను ప్రపంచంలో ఉన్న శక్తివంతమైన ప్రముఖ ప్రచార సంస్థలలో ఒకటిగా పరిగణించవలసి ఉంటుంది. ఈ సంస్థ ఉత్తరోత్తరా పాన్ అమెరికన్, యూనియన్ అంత ప్రాధాన్యం వహించగలదు; కాలక్రమేణ దానిని కూడా తలదన్నవచ్చును."

అమెరికాలో ఉన్న తనసంస్థయొక్క కార్యాలయానికి రెవరెంట్ హాప్‌కిన్సు పంపుతున్న రిపోర్టులో ఇలా ఉన్నది — "అఖిల ఆసియా మహాసభయొక్క ఈ ప్రథమ సమావేశం ఇంత ప్రధానమైనదిగా పరిణమిస్తుందని పరిశీలకులలో ఎవ్వరూ ముందు ఊహించి యుండలేదు. సభకు వివిధ దేశాలనుంచి వచ్చిన ప్రతినిధులు ఆయాప్రభుత్వాల అధికార ప్రతినిధులు కారన్న కారణం నుంచి కొన్ని వర్గాలు ఈ సమావేశానికి విలువ తక్కువ పడుతున్నవి. ఈ అంచనా సరి అయినది కాదనే నా అభిప్రాయం. అఖిల ఆసియా మహాసభకు వచ్చిన ప్రతినిధులందరూ సమాజానికి పునాదులు వేసే ప్రజాసేవకులు, వీరిలో ప్రముఖ విద్యా విధాన వేత్తలు, వైజ్ఞానికులు, కార్మిక నాయకులు సామాజిక సేవకులు పలువురు ఉన్నారు. ఏ దేశంలోనూ సంఘ సేవకులకున్న పలుకుబడి ప్రభుత్వాధికారులకుండదు. ఎప్పటికైనా సంఘ సేవకులు తలపెట్టిన కార్యం సఫలీకృతం కాకతప్పదు, సభలో ఆదినుంచి అంతంవరకూ కమిటీ సమావేశాలలోను సంపూర్ణ సమావేశాలలోనూ కూడా భారతప్రాతినిధ్యమే అత్యధిక ప్రాముఖ్యం వహిస్తూ వచ్చింది. గాంధీజీ నెహ్రూ లాంటి మహాపురుషులు శ్రీమతి సరోజినీదేవి, విజయలక్ష్మి పండిట్ లాంటి మహిళలు ఉన్న భారత దేశానికి ఆసియాజాతులు అఖిల ఆసియా మహాసభయొక్క నాయకత్వాన్ని అప్పగించి వేయడం యావత్తు ఆసియా ఖండానికి క్షేమకరమైన విషయం. సమావేశం ప్రారంభమైన మొదటిరోజుల్లో సోవియట్ రిపబ్లిక్కుల ప్రతినిధులు చాలా ప్రముఖపాత్ర వహించారు. కానిరష్యా మిలిటరీ శక్తిని ఉత్కర్షచేయడానికి తీసిన ఒక ఫిల్మును సోవియట్ ప్రతినిధులు ప్రదర్శించడం జరిగింది; అప్పటినుంచీ సభలో వారి పలుకుబడి క్రమంగా సన్నగిలిపోయింది; సోవియట్ ప్రతినిధులు అవకాశం దొరికినపుడల్లా ప్రతి సమావేశంలోనూ తమ సైనిక బలం గురించి ఆత్మసంస్తుతి చేసుకోడం మొదలెట్టారు; దీనితో ముందు సోవియట్ రిపబ్లిక్కులకే లభిస్తుందనుకున్న మహాసభానాయకత్వంవారికి దక్కకుండా పోయింది.

అఖిల ఆసియా మహాసభను ఒక శాశ్వతమైన సంస్థగా ఏర్పాటుచేశారు; సభికులు ఈ మహాసభ నిర్వహించవలసిన కార్యాలయొక్క ప్రాధాన్యాన్ని గుర్తించారనడానికి ఇదే నిదర్శనం.

మున్ముందు ఆసియాఖండంలో భారతదేశముయొక్కగాని చైనాయొక్కగాని ఆధిపత్యం నెలకొనకుండా నిరోధించడానికి ఇటువంటి సంస్థను స్థాపించడం అవసరమని ఆసియాదేశాలనేకం భావించినవి. అయితే, యూరోపీయాధిపత్యం విషయం గురించి మాట్లాడినట్లుగా, ఈ విషయం గురించి ఏ దేశమూ సమావేశంలో బహిరంగంగా మాట్లాడడానికి సాహసించలేకపోయింది.

వియట్నామ్, ఇండొనీసియా ప్రతినిధుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: వియట్నామ్, ఇండొనీసియా ప్రతినిధివర్గముల నాయకులు డాక్టరు ట్రాన్ వాన్‌లు, ఆన్ డాక్టర్ అబుహనీఫాడార్లు ఆసియాదేశాల స్వాతంత్ర్యాన్ని హరించే బలప విధానాన్ని అరికట్టేందుకు ఆసియా రాజ్యాలన్నీ జాయింటుగా చేయవలసిన పనులను సూచిస్తూ ఒక ప్రకటన చేసినారు. అందులో వారు అయిదు ప్రతిపాదనలను చేసిఉన్నారు.

ఐక్యరాజ్య సమితిలో సభ్యులుగఉన్న దేశములు బలహరాజ్యాల ప్రజల విషయములను, ముఖ్యంగా వియట్నామ్ విషయములను భద్రతామండలి సమావేశం కార్యక్రమంలో చేర్పించుటకు ప్రయత్నం చేయాలి.

ఆసియాలో అనేక కష్టాలకు, ఇబ్బందులకూ కారణభూతమైనట్టి విదేశసేనలన్నింటిని తక్షణ ఉపసంహారానికి ఆసియా రాజ్యాలన్నీ కలసి పనిచేయాలి.

ఇండోనీసియా, వియట్నామ్ ప్రభుత్వాలను ఆసియా ప్రభుత్వాలన్నీ గుర్తించాలి.

ఇండోనీసియా, వియట్నామ్ దేశాలలో తిరిగి సామ్రాజ్యకక్షుల ప్రాబల్యం ఏర్పడకుండా చూడాలి. సామ్రాజ్య ప్రతిఘటనసాగుతూఉన్న రణరంగాలన్నింటికీ, ముఖ్యంగా ఇండొనీసియా, వియట్నామ్ దేశాలకు వలంటీర్లను, వైద్యసహాయ దళాలనూ పంపాలి.

ఆసియా రాజ్యాలన్నీ కలసి, ఏకంగా పరస్పర సహకారంతో పనిచేయకపోతే బలవిధానంవల్ల శాంతికి ముప్పు ఏర్పడగలదనే నమ్మకం ఈ ఆసియా మహాసభవల్ల తమకు కలిగిందని వీరీ ప్రకటనలో తెలుపుతున్నారు. ఉపక్రమణ సవ్యంగా సంతృప్తికరంగానూ ఉంది గాని ఆసియా రాజ్యాలన్నింటినీ సంఘటితస్ఫురచి బలీయమైన సంస్థను ఏర్పాటుచేయాలని వీరు కోరుతున్నారు. ఆసియాప్రజలు మేల్కొన్నారనీ. ఒకరి ఆధిపత్యాన్నికమీపట సహింపబోరనీ స్పష్టం చేయాలని వీరు హెచ్చరిస్తున్నారు.

సింహళప్రతినిధి అభిప్రాయం

ఏప్రిల్ 5. సింహళ ప్రాతినిధ్యనాయకుడున్నూ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రియున్నూ అయిన భండారనాయకే గారు ఇలాఅన్నారు:— "ఆసియాఖండ ఐక్యతకు వేయవలసిన రీతిగా పునాదులు వేయబడినవి. సమావేశముయొక్క లక్ష్యాలు అన్నీ నిర్విఘ్నంగా నెరవేరినవి. సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరునూ తాము ఏకఖండవాసులమనేబంధుత్వ భావం ఒకటి జాగ్రతమైంది. ప్రతినిధులను ఒకరినొకరు తరచు కలుసుకుంటూ, ఒకరి సమస్యల నొకరు అవగాహన చేసుకోవాలనే ఆసక్తి ఆతురత కలిగినై. ఆసియా దేశాలన్నిటికీ సామాన్యమైన సమస్యలను పరిష్కరించుకోడానికి తాము సమష్టిగా అనుసరించవలసిన విధానాల గురించి ప్రతినిధులు సమావేశంలో అమూల్యమైన సూచనలు చేశారు."

ఈ సమావేశం ఏర్పాటు చేసినందుకు భారతదేశాన్ని సంస్తుతిస్తూ అతడిలా అన్నాడు;—"భారతీయ సమావేశకర్తలు వివిధదేశాల ప్రతినిధులను అత్యంత ఆదరాభిమానాలతో చూశారు.

సమావేశంలో రెండు ప్రధానమైన సంఘటనలు జరిగినవని ఆయన అన్నాడు. ఒకటి, అరబ్బుయూదులకు జరిగిన సంఘర్షణ; రెండవది గాంధీమహాత్ముడు సభకు రాగానే ప్రతినిధులందరూ గౌరవపురస్పరంగా ప్రత్యుత్థానంచేసి ఆయనకు ఇచ్చిన ఘనస్వాగతం.

సింహళ భారతదేశాలకు పరస్పరం సంబంధించిన సమస్యల గురించి భండారనాయకే గారు ఇలా అన్నారు:

"మన అన్యోన్య వ్యవహారాలగురించి నేను పండిట్ నెహ్రూతో ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపాను. సింహళంలో కొత్త పార్లమెంటు ఎన్నిక అవడంతో, మిగతా సమస్యలతోబాటు సింహళ భారతీయులసమస్య కూడా ఉభయదేశాలకు సంతృప్తికరంగా పరిష్కరింప బడగలదని ఆశిస్తున్నాను."

అలహాబాదులో సోవియట్ ప్రతినిధులకు సన్మానం

అలహాబాదు, ఏప్రిల్ 5: సోవియట్ రిపబ్లిక్ ప్రతినిధివర్గానికి ఇవాళ సాయంత్రం అలహాబాదు పౌరులు పురుషోత్తమదాస్ టాండన్ పార్కులో బహిరంగ సన్మానం చేశారు. భారతప్రజలు తమకు మిత్రులనీ, వారికి తాము హృదయపూర్వకంగా అభినందనలు అర్పిస్తున్నామనీ చెప్పి, సోవియట్ ప్రతినిధులు ఇలా అన్నారు:

"మేము చాలా దూరదేశంనుంచి వచ్చినప్పటికీ, మేము మీకు అత్యంత సన్నిహితులమనే భావిస్తున్నాము. మున్ముందు రష్యా భారతదేశాలమధ్య రాకపోకలు, పరిచయము అభివృద్ధి పొందగలదని ఆశిస్తున్నాము.

సోవియట్ ప్రతినిధివర్గానికి కార్మిక శాఖాసభ్యుడు జగ్జీవన్‌రామ్ స్వాగతం చెప్పాడు.

సోవియట్ ప్రతినిధులు సర్ తేజ్ బహదూర్ సప్రూగారిని వారి ఇంటికివెళ్లి సందర్శించారు. సప్రూగారు కొన్నినెలల బట్టీ అస్వస్థతగా ఉన్నారు. సభ్యతాచిహ్నంగా సమావేశంలో తమకు బహూకరింపబడిన గులాబిపూలమాలను తమతో రష్యాకు తీసుకొనివెళ్తామని సోవియట్ ప్రతినిధులు ప్రకటించారు.

గుడ్డల ధరల కంట్రోలు ఉండవలెను

పంపకపు కంట్రోలు రద్దుకావలెను

అహమ్మదాబాద్, ఏప్రిల్ 5: అహమ్మదాబాద్ మిల్లుయజమానుల సంఘాధ్యక్షుడు సేట్ శాంతిలాల్ మంగళదాస్ సంఘమువారి సాధారణ సమావేశములో ఉపన్యసిస్తు మిలు యజమానులందరున్నూ ముందుచూపుతో పని సాగించవలెననీ ఉత్పత్తిని చాలినంత చేయవలెననీ ఎక్కువమందికి జీవనము కల్పించవలెననీ చెప్పినాడు.

"ఇంత పెద్దదేశము పారిశ్రామికము చేయవలెనంటే చాలా పెద్ద పెట్టుబడి పెట్టవలెను. ఎంతో త్యాగముచేసి ఎంతో సహనముతో ఉంటేనే పారిశ్రామికాభివృద్ధి అవుతుంది. ఇప్పుడు దేశము అంతటికి సరిపోయేపద్ధతిన పరిశ్రమలు సాగవలెననేట్లయితే చాలా ఎక్కువ పెట్టుబడి కావలసి వస్తుంది. ఆపెట్టుబడి పెట్టడానికి తగినంత ఆకర్షణము ఉండవలెను. బడ్జెట్టు పద్ధతివల్ల అటువంటి ఆకర్షణము మొదలంటపోయింది. కొత్తగా ఇంకా పెట్టుబడి పెట్టడము సాధ్యముకాకపోవడమే కాకుండా ఇది వరకు పెట్టిన పెట్టుబడికూడా నష్టము కాకుండా ఉండడమున్నూ సాధ్యము అయ్యేట్టుగాలేదు.

ఇప్పుడు భారతదేశములోనూ విదేశాలలోనూ గుడ్డ కొరత ఎర్పడ్డది. గుడ్డను పంచిపెట్టడములో చేతకాని తనమువల్లనూ పంచిపెట్టడములో దుష్టప్రవర్తనమువల్లన్నూ ఈకొరత ఏర్పడ్డది. పంచిపెట్టేటందుకు అవలంబించిన పద్ధతులలో లోపాలవల్లనే వర్తకులదగ్గిర పెద్ద పెద్ద స్టాకులు పేరిగిపోయినవి. అందువల్ల గుడ్డల ధరలు పెచ్చుపెరిగిపోకుండా ఉండేటందుకు గుడ్డల ధరల కంట్రోలుపెట్టి గుడ్డల వర్తకపు కంట్రోలును అనగా గుడ్డలపంపకాన్ని ప్రభుత్వమువారు రద్దుచేయవలెను.

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, మరతులకు, 1947-వ సం॥పు ఉచిత క్యాలెండరుకు వ్రాతుండు:
FEDERAL INDUSTRIES,
No. 330, Lahore. 2 (2-88)

ఆంధ్రపత్రిక
సర్వజిత్తు సంవత్సరాది సంచిక

శ్రీ దేవీ ప్రసాదరాయ చౌదరిగారి ముద్దులొలికే ముఖపత్రచిత్రంతో, ఉల్లములు రంజింపజేసే రంగు రంగుల చిత్రాలతో, పెద్దపెద్దల భావోద్దీపకమైన వ్యాసాలతో, చక్కని మెరుగుకాగితాలతో చక్కగా అలంకరించుకొని వెలువడింది.

[కొంతమంది ప్రముఖ వ్యాసకర్తలు]

శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్య
,, శతావధాని వేలూరి శివరామశాస్త్రి
,, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
,, కపిల వెంకటరావు
,, కపిల కాశీపతి
,, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి
,, నోరి నరసింహశాస్త్రి
,, మారేమండ రామారావు
,, మొక్కపాటి కృష్ణమూర్తి
,, గోవిందరాజుల సుబ్బారావు
,, శ్రీనివాస శిరోమణి

వెల రెండురూపాయలు పోస్టేజి ప్రత్యేకము 8 అ.
వి. పి. లు పంపబడవు.

ప్రతులు మీ సమీపమునగల మా ఏజంట్లవద్ద దొరుకును. లేదా, మాకు వ్రాసి తెప్పించుకొనుడు. ప్రతులు పరిమితముగా వేసినాము. త్వరపడి తెప్పించుట మంచిది.

ఆంధ్రపత్రిక: తపాలపెట్టె నెం. 212: మద్రాసు.



శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను పుంచుతుంది.
బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.
కూటికూర టాల్కం పౌడరు
CUTICURA TALCUM POWDER

మంచి క్షౌరము
జిలెట్ మీద ఆధారపడియుండును.



ఎయిరువల్ల ననగా
జిలెట్‌వారు తమబ్లేడులకిచ్చునవి

- పదునైన అంచులు జిలెట్ బ్లేడులు మీరు కొనదగిన మిక్కిలి పదునుగల బ్లేడులు. శుభ్రముగా హాయిగా క్షౌరముచేయును.
- కఠిన పరీక్ష ప్రతి బ్లేడు ఒకేమాదిరి నాణ్యముగా వుండుటకు, నిర్దుష్టముగా క్షౌరము చేయుటకు, జిలెట్‌వారు తయారుచేయునప్పుడు ప్రతి దశలోను బ్లేడులను అతికఠినముగా పరీక్షించెదరు.
- అదనపు రక్షణ ప్రతి జిలెట్ బ్లేడు గ్రుప్పపట్టసంచ కాపాడబడినది. దానిమీద కాగితము చుట్టబడి యుండును. అందువల్ల పదునైన అంచులు మీకు చేరువరకు చెడకుండాను, చేతితో స్పృశింపబడకుండాను వుండును.

BLUE GILLETTE BLADES

నేడే ఒక ప్యాకెట్ బూజిల్లెట్ బ్లేడులను కొనుడు.

No. 10

"రామపాదసాగరంద్వారా ఆంధ్రుల జీవితతత్వమే మారిపోగలదు"

ఆంధ్రసహకారసమ్మేళనరజతోత్సవ సభకు సర్ రామమూర్తి సందేశం

రాజమండ్రి, ఏప్రిల్ 5: స్థానిక ఆంధ్ర సహకార సమ్మేళనము, రజతోత్సవము నేడు ఉదయం మాజీమంత్రి శ్రీ వి. వి. గిరి గారి అధ్యక్షతను జరిగింది. వివిధప్రాంతములనుండి పలువురు ప్రముఖులు సభకు విచ్చేశారు.

కారణాంతరములవలన అధ్యక్షత వహించవలసిన శ్రీ శోంఠి వెంకట రామమూర్తిగారు రానందున, వారి అధ్యక్షోపన్యాసమును శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు చదివారు.

సర్ రామమూర్తిగారిసందేశం

సర్. యస్. వి. రామమూర్తి గారు ఉత్సవాలకు హాజరు కాలేదు. కాని అధ్యక్షప్రసంగం వ్రాసిపంపినారు.

"భారతదేశము విశ్వాసములకు, నమ్మకములకు - రకరకాల నమ్మకములకు - ఆలవాలమైన దేశము. మతరూపేణా మనకు వాల్యాత్మిక విశ్వాసములు చాలకాలముగ ఉంటున్నవి.

"ప్రజాస్వామ్యరూపములో రాజకీయ విశ్వాసమా, సహకార రూపమున ఆర్థిక సూత్రాలు మనదేశమునకు యూరాపునుండి వచ్చినవి. కాని ఈ రెండు సూత్రములు కూడా మన ఆధ్యాత్మిక సూత్రములకు సన్నిహితములైనవి. వ్యక్తుల స్వాతంత్ర్యాన్ని స్థిరపరుస్తున్నది ప్రజాస్వామ్యం. మనమతమూ అట్టి వ్యక్తి స్వాతంత్ర్యమునే వాంఛించుచున్నది. సహకారము వ్యక్తుల ఏకీభవస్థితిలో మేళవింపజేయుటకు ప్రయత్నించుచున్నది. మన మతలక్ష్యముకూడ అదే" అని సర్ శోంఠి వెంకటరామమూర్తి గారు తమ అధ్యక్ష సందేశమున తెలిపియుండిరి.

"ఏ విషయము నయినను ముందు నమ్మి ఆ పిమ్మట సత్యాసత్యముల పరిశీలించుట భారతీయుల పద్ధతి. భగవంతునిలో నమ్మకం ఉండినగాని భగవంతుని చూడలేమని అంటున్నారు. బాహ్యపరిస్థితులు, అనుబంధికముగ వస్తున్నమన ప్రవర్తన నిరుత్సాహ పరుచుచున్నప్పటికిని, భారతదేశమునందలి సహకారులు పట్టుదలగా, దీక్షతో పనిచేసుకుపోవుటకు వారి ఉత్సాహమె కారణము. గత రెండుశతాబ్దములలోకంటె ఇప్పుడు మనకు అవకాశములు కొంత తృప్తికరముగ నున్నవి. వలస ఆర్థిక విధాన దుష్ఫలితములవల్ల మన జీవిత పునాదులే దుర్బలమైపోయినవి. మనరక్తము విరిగిపోయినది. నిస్సారము, దౌర్బల్యము ఏర్పడినది. సామ్రాజ్య ఆర్థికవిధానము అవసరముల తీర్పులకె మనశక్తి సామర్థ్యములు, మన విజ్ఞాన వికాసములు, ప్రతిభా విశేషములు వినియోగింపబడుతూ వచ్చినవి. దేశక్షేమంకంటే వ్యాపారమే ప్రధానమైంది. పల్లముల వృద్ధినిర్మాణము, గ్రామీణ జీవనముకంటె ముఖ్యమైనది. ఇందువల్ల గ్రామాలు నిర్జీవమై పోయినవి. ఉన్నకొలదిశక్తి పట్నాలకు వలసపోయింది. గ్రామాల నిలుపుటకు, నిర్మించుటకు వినియోగించవలసిన శక్తి ఉడిగిపోతూఉంటే మన స్వయసాయం మన గ్రామ పరిశ్రమలు క్షీణించిపోతూ భారీ పరిశ్రమల, వ్యాపారాలపై మోజు, ప్రాధాన్యం హెచ్చిపోతూ ఉంటంలో ఆశ్చర్యం ఏమీలేదు. ఇప్పుడు మన జనాభాలో నూటికి ఎనభైమంది భూమిమీదా, ఇరవైమంది పరిశ్రమలపైనా ఆధారపడవలసి ఉన్నది. కొన్ని దశాబ్దాలక్రితం పాలాధిపై ఆధారపడినవారు నూటికి 70మంది, పరిశ్రమలపై ఆధారపడినవారు నూటికి 30 మంది ఉండేవారు. భారతజాతి ఆరోగ్యవంతమయిన జాతి కావాలి అంటే నూటికి 60 మంది మాత్రం భూమిపై ఆధారపడి ఉండాలి. మిగతా 40 మంది పరిశ్రమలపైనా, ఉద్యోగాలపైనా ఆధారపడి ఉండాలి. భారతదేశ ఆర్థిక జీవితాన్ని విధంగా పునఃసంఘటితపరచడమే స్వతంత్ర ఆర్థికవ్యవస్థను ఏర్పాటుచేసుకొను స్వతంత్రభారతదేశ ప్రధానవిధి.

"ప్రపంచంఅంతటా జీవితపునర్నిర్మాణం విషయమై విభిన్న విరుద్ధఆదర్శము లున్నవి. వ్యక్తిస్వాతంత్ర్యాన్ని ప్రయోజనవ్యాపారాన్ని కోరేవారు ఒకరకం. వీరికి అమెరికా అండ. మరొకవర్గంవారు సమిష్టివాదాన్ని, ప్రభుత్వ ఆధిపత్యాన్నీ బలపరుస్తారు. వీరికి రష్యా నాయకత్వం. భారతదేశం ఈ రెండువర్గాలకూ మధ్యగా ఉన్నది. ఈ మధ్యమార్గాన్ని సహకారపద్ధతి అని అనవచ్చును. అంటేనే భారతదేశంలో ప్రజలు సహకారం సాగుపద్ధతివైపు మొగ్గుతూ ఉన్నారు. భారతీయులు చిన్నకమతాలను, సమిష్టికమతాలనూ వాంఛించుట లేదు. పరిశ్రమలవిషయంలో ఆర్థిక, టెక్నికల్ సహకారంద్వారా మనం శక్తులను బలపరుస్తున్నాం. పరిశ్రమలు భారీ పరిశ్రమలైనప్పుడు దాని కాఠిన్యాన్ని ఆర్థిక, టెక్నికల్ వికేంద్రీకరణద్వారా తగ్గిస్తున్నాం.

"ఆంధ్ర సహకార సంఘంవారు తమ రజతోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

ఇప్పటివరకూ మీ కార్యక్రమం ఒకరకం. ఇకముందు జరుగవలసినపని మరో రకం. మీరిక స్వతంత్ర ఆర్థికవ్యవస్థ నిర్మాతలౌతున్నారు. మీ దారిద్ర్యం, మీ బానిసత్వంనుండి ఆర్జించినవాటిని కూడబెట్టి, కష్టపడి పంపకం చేయాలి.

"కొన్ని యుగాలుగా గోదావరి మీ దేశంలో ప్రవహిస్తూ ఉన్నది. రామాయణంలో ఈ గోదావరి, ఇక్కడ పండే మరి వర్ణనలు ఉన్నవి. పాతిక శతాబ్దుల చరిత్ర మిమ్ములను ఈనీటికి ఈ వరిధాన్యానికి ముడిపెట్టినది. అయినా ఈ నదీజలంలో పదింట, తొమ్మిదిపాళ్ళు వృథాగా సముద్రంపాలై పోతూఉంది. సర్ ఆర్థర్ కాటన్ ధర్మనూఅని, కృష్ణ, గోదావరి డెల్టాల రక్షణకు ఈ నదీజలం తొద్దిభాగం అయినా ఉపయోగపడుతూఉంది. ప్రజల జీవిత ప్రమాణమును వృద్ధిచేయ కంకణం కట్టుకున్న ప్రభుత్వం భగవంతు డిచ్చిన ఈ మంచినీటిని వృథాచేయడం సిగ్గుచేటవుతుంది.

అలాగే తుంగభద్ర, తూర్పు కనుమల లోని జలపాతములూ ఇంతే. ఈ రాష్ట్రపు ఉత్తరభాగాన ఇప్పటికి ఒక నదీ రిజర్వాయరుగాని హైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజెక్టుగాని లేదు. అంచేత నేను అలాంటిస్కీములను మూడింటిని అమలు చేయడానికి పూనుకున్నాను. వీటిలో తుంగభద్రా రిజర్వాయరుస్కీము, మాచ్‌ఖుండ్ హైడ్రో ఎలెక్ట్రిక్‌స్కీము మంజూరు అయినవి. రామపాదసాగర్ స్కీముకూడా నవంబరులో నేను ప్రభుత్వ ఉద్యోగంనుండి విరమించుకోవడానికి పూర్వమె ప్రారంభం అవుతుందనుకుంటాను. నవభారత సృష్టికర్త గాంధీజీ తన ఆశీర్వాదములతో ప్రపంచంలోని పెద్ద ప్రాజెక్టులలో ఒకటి అయిన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరుపుతారని ఆశిస్తున్నాను.

ఈ స్కీములవల్ల ఉత్తర మద్రాసు జీవితప్రమాణమే కొత్త స్థాయిని పొందుతుంది. గోదావరితీరాన సమవేశమైన సహకారులకు ఒక సూచన చేస్తున్నాను. ఈ రామపాదసాగర్ ప్రాజెక్టువల్ల ఈ ప్రాంతంలో పసిళ్ళతల టన్నుల బియ్యం అదనంగా తయారవుతుంది. సంవత్సరానికి 25 కోట్ల రూపాయల విలువగల అదనపు పంట పండుతుంది. ఈ అదనపు ద్రవ్యంతో మన ప్రజల జీవితాల్లో కొత్తపోకడలను కల్పింపవచ్చు. ఈ ప్రాజెక్టువల్ల లాభించే గ్రామాలన్నింటిలోనూ పరపతిసంఘాల నేర్పాటు చేసి, అదనంగా వచ్చే ఈ లాభాల్లో నాల్గోవంతు వసూలుచేసి సమిష్టి ప్రయోజనార్థం వినియోగిస్తే, అందువల్ల గ్రామజీవితాలను పునర్నిర్మాణంచేసి, ప్రజల ఆరోగ్యాన్ని బాగుచేయ వీలవుతుంది. ప్రజలకు, విద్య, వైద్యసౌకర్యాలను కలిగింపవచ్చును. రహదారులను ఏర్పాటు చేయవచ్చును. సాంస్కృతి కేంద్రముల స్థాపింపవచ్చును. ఈ విధంగా దేశసంపదతోబాటు ప్రజలక్షేమంకూడా వృద్ధి అవుతూ ఉంటుంది. ఒక కొత్తకోసరం పదిమంది కీచులాడుకోవలసిన దుస్థితి తొలగి పుష్కలంగా అన్నీ లభించే పరిస్థితులు ఏర్పడితే అల్పత్వం అంతరించి, అంతఃకలహాలుపోయి ప్రజలు యావన్మందీ సుఖంగా జీవించుతూ ఉంటారని నా నమ్మకం. ఇలాంటి నైతికమార్పుగాని రాష్ట్రప్రజల్లో వస్తే రామపాదసాగరం గోదావరి రిజర్వాయరేగాక ఆంధ్రుల తత్వభావాల, ఉద్రేకాల రిజర్వాయరుకు చిహ్నంగా ఉంటుంది. ఆ విధంగా రామపాద సాగరం ఒక మహాయజ్ఞభూమి అయి ఆంధ్రుల అల్పత్వం అంతరించి, పరిపూర్ణతను సంపూర్ణ వికాసమును పొందినజాతిగ విలసిల్లగలదు.

మాజీమంత్రి శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు సహకారపతాకోత్సవము జరిపారు. ఆయన సహకారబావుటా నెగురవేసి పతాకప్రాశస్త్యము నొక్కడించారు. ఆ పతాకపు వన్నెనీడను, సహకారులందరు కలిసిమెలసి పనిచేయవలసినదని కోరినారు.

సహకారసంఘములజాయింటురిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యంనాయుడుగారు సహకారోద్యమసుసూత్రి విపులముగా ఉపన్యసించారు.

ప్రధానమంత్రి శ్రీటంగుటూరిప్రకాశం పంతులుగారు సభకు విచ్చేశారు.

యూనియను అధ్యక్షులు శ్రీ పి. కేశవరావుగారు నివేదికను సమర్పించారు. అందులో యూనియను చరిత్రను వెల్లడించారు. యూనియను 9 డిశంబరు 1919

సర్ యస్. వి. రామమూర్తి

రిజిష్టరు చేయబడి, మరుపటి సంవత్సరమునుండి పనిచేయ ప్రారంభించినది. యూనియనుకు అపారసేవచేసి, దానిని వృద్ధికి తీసికొనివచ్చిన శ్రీయుతులు డాక్టరు బి. పట్టాభిసీతారామయ్య, డాక్టరు పి. గురుమూర్తి, నరసింహదేవర సత్యనారాయణగార్లకు ధన్యవాదములను, తమ కృతజ్ఞతలను వెల్లడిచేసారు. శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు ఉపాధ్యక్షులుగను, పత్రికా సంపాదకీయ సభ్యులుగను, ప్రచురణకర్తగాను చేసిన సేవను తెలియచేశారు.

శ్రీ వి. వి. గిరిగారు, డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారి చిత్రపటావిష్కరణ మొనర్చుచు, శ్రీ కీ. శే. వేమవరపు రామదాసు పంతులుగారి తర్వాత సహకార సేవలో గురుమూర్తిగారు పేర్కొనదగిన వారనీ, వారు స్వార్థరహితమైన సేవచేసి, సహకారోద్యమమునకు ప్రాణప్రతిష్ఠ చేసారనీ అన్నారు.

గూడూరు రామచంద్రుడు గారు సహకారోద్యమము పేదల స్థితిని కొంతవరచవలెననీ, సహకారులందరు ఆ ఆదర్శముతో పనిచేయ వలెననీ హెచ్చరించారు.

శ్రీ గిరిగారు, సభాంతమున ప్రసంగించుచు ప్రకాశం మంత్రివర్గము అధికారములో నున్న 11 నెలలలోనూ గత 20 సంవత్సరములలో జరిగినంత సహకారసేవ జరిగినదనీ, సహకారోద్యమము సర్వతోముఖముగ వికాసము నొందినదనీ ప్రస్తావించారు. ఆహార పదార్థముల సమకూర్పు క్రొత్తసంఘములు ప్రస్తుతమున కొలదిగ లోపములున్నను, త్వరలో ప్రజాదరమునందు, ప్రజాహిత సంస్థలుగ వృద్ధినందగలవని అన్నారు. గాంధీజీ, కృపాలినీగార్లు వాంఛించిన విధమున, మన అందరి సహకారమున, సహకార సామ్యవాద ప్రభుత్వములు త్వరలోనే సమకూరగలవని విశ్వాసమును వెల్లడించారు. శ్రీయుతులు డా॥ పట్టాభి, ఎస్. ఎస్. అరుణాచలం, సి. రామరెడ్డి, తిరువాన్కూరు, కొచ్చిన్, బరోడా, పంజాబురాష్ట్రముల సహకార రిజిస్ట్రారులు, కె. పి. కపూరు, కె. ఎస్. మీనను మొదలగు ప్రముఖుల సందేశములను యూనియను కార్యదర్శి శ్రీ గురువారెడ్డిగారు సభలో చదివారు.

యూనియను సభాధ్యక్షులగు పి. వి. పట్టాభి రామరెడ్డిగారి వచనములతో సభ ముగిసినది. (స్వ. వి.)

శ్రీమదాంధ్ర దేవీ భాగవత పఠనము

శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు

మద్రాసు, ఏప్రిల్ 7: నిన్న సాయంత్రము ఆయిదు గంటలన్నరకు ఆంధ్రపత్రికాకార్యాలయములో శ్రీ నోరి నరసింహశాస్త్రిలుగారు ఆంధ్రములో కి అనువదిస్తున్న శ్రీ దేవీభాగవతములోని కొన్ని ఘట్టాలు చదివి వినిపించినారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావు పంతులుగారు శ్రీ శాస్త్రిలగారిని ఎరుకపరచినారు. శ్రీ నరసింహశాస్త్రిలగారు తమ దేవీ భాగవతపఠనము ప్రారంభించబోతూ దేవీభాగవతమును ఇదివరలో తెలుగులోకి దానం శ్రీరాములుగారు, తిరుపతి వెంకటేశ్వరకవులు, పాపయారాధ్యులవారుఅనువదించినారనీ, ఈ అనువాదము చేయడానికి తాము వాల్గోవారమనీ ఈ దేవీ భాగవతము ఇటీవల తెనాలిలో జరిగిన సాహితీసమావేశములో మొదట పఠించడము అయిందనీ అయితేసాహితీ సమితి తమ స్వసంఘము అయినందువల్ల అది తమ స్వగృహములో చదివినట్లేననీ ఇప్పుడు ఆంధ్రపత్రికా కార్యాలయములో చదవడమే తమదేవీభాగవతము బహిరంగ పఠనానికి ప్రథమ పర్యాయముఅనీ చెప్పినారు. ఇందుకు కారణము ఆంధ్రపత్రికా కార్యాలయము మద్రాసులో స్థాపనము అయినది మొదలు నేటివరకూ ఆంధ్ర సాహితీవేత్తలందరూ ఆంధ్రపత్రికా కార్యాలయములో మన్ననలు పొందడము సంప్రదాయమయిందనీ కీర్తికాయలు రావుసాహెబ్ గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారితో తమకు ప్రథమ పరిచయము ఆంధ్రపత్రికా కార్యాలయములోనే అయినదనీ తాము అత్యంత శ్రద్ధాభక్తులతో రచిస్తున్న ఈ గ్రంథాన్ని ఈ కార్యాలయములో పఠించడానికి గర్వపడుతున్నామనీ చెప్పినారు. తరువాత దేవీభాగవతములో కొన్ని ఘట్టాలను చదివి వినిపించినారు. మధుకైటభాసుర సంహారము, ఉగ్రశ్రీధరూరవ ఘట్టము, శుకయోగి జనకమహారాజు వివాహ విషయమై చేసిన చర్చా ఘట్టమున్నూ చదివి వినిపించి, పఠనము రాత్రి ఎనిమిది గంటలకు పూర్తిఅయిన తరువాత ఆంధ్రపత్రికా సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావు గారికి, శ్రీ నోరి నరసింహశాస్త్రిలు గారికి సభికులకు కార్యాలయము తరపున వందనము అర్పించినారు.

భూమిశిస్తు విధానం మార్పు

రివెన్యూ మంత్రిగారి సంప్రదింపులు

మదరాసు, ఏప్రిల్ 7: రివిన్యూమంత్రి కళా వెంకట్రావుగారు, మొన్న సర్ అల్లాడి కృష్ణస్వామయ్యగారితో భూమిశిస్తులు, కౌలు పన్నుల విధానం మార్పు గూర్చి చర్చించిరి. వారు యీ విషయం చర్చింప యీ విషయ సంస్థలకు ఆహ్వానాలు పంపిరి:

ఆంధ్ర, తమిళ, కన్నడ కేరళ కాంగ్రెసు సంఘాలు, ఆంధ్ర కిసాను కాంగ్రెసు, రెండు భూస్వాముల సంఘాలు, తమిళనాడు కిసాను కాంగ్రెసు, మదరాసు మహాజన సభ, అడ్వకేట్సు సంఘం, ఆంధ్ర ప్రజావ్యవహారాల సంస్థ, జమీందారయితుల సంఘం నెల్లూరు, ఇనాందారుల సంఘం, ఇనాందారయితుల సంఘం.

రివెన్యూ మంత్రిగారు, యీ దినవర్తమానపత్రికలనుగూడ తమతో చర్చింప ఆహ్వానించిరి: టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, కె. జి. శివస్వామి, డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడు, ప్రొఫె. మా. వెంకటరంగయ్య, టి. టి. కృష్ణమాచారి గార్లు. శాసనసభలలో వివిధపక్షనాయకులతోను, పత్రికాసంపాదకులతోనూ మంత్రిగారు చర్చింపనున్నారు. ఈ సంప్రదింపులన్ని ఏప్రిలు 15 లోగా ముగియనున్నవి.

ఖద్దరు సహకార సంఘం

ప్రధాని ప్రారంభోత్సవం జరుపుట

మదరాసు, ఏప్రిల్ 7: మదరాసు ఖాదీ అభివృద్ధి సహకార సంఘం లిమిటేడు, ప్రారంభోత్సవం బ్రాడ్వేలో చరఖా ప్రచార సభా భవనమునందు మంత్రి భక్తవత్సలం గారు నిన్న జరిపిరి. ప్రధాని ఓమందూరు రెడ్డిగారు అధ్యక్షతవహించిరి. ఇంతవరకు యీ సభవారు నూలువడకుట ఉచితంగా నేర్పుచుండిరనియు, యికముందు నెలకు 0-8-0 రుసుం పుచ్చుకుంటారనియు ఎ. కె. చ. మదల్యారుగారు తెలిపిరి.

ప్రధాని తమ ఉపన్యాసంలో యీ కంపెనీ ప్రారంభోత్సవం జాతీయవారం ప్రారంభదినమున జరుపుచున్నామనియు, పాతికేండ్లక్రితం దేశంకోసం త్రాగత్యాగం చేసినవారిని స్మరించుటకై యీ జాతీయవారం ప్రతీయేడు జరుపుచుంటిమనియు, వారి త్యాగఫలితంగా మనమిపుడు స్వరాజ్యం పొందనున్నామనియు చెప్పిరి. ఆర్థికస్వయంసమృద్ధిలేకున్నచో రాజకీయస్వతంత్రాజ్యం ప్రయోజనముండదు. భారీ పరిశ్రమలు ఎంత సులభంగా నాశనంకాగలవో యుద్ధంలో రుజువయింది. కనుక పరిశ్రమలు వికేంద్రీకరణం కావాలి. భారతీయులు ఎక్కువమంది గ్రామవాసులే కనుక, గ్రామాన్ని ఆధారంచేసుకొని ఆర్థిక విధానం పెంపొందించాలి. గాంధీగారి నిర్మాణ కార్యక్రమం అందుకేయున్నది. మనకు వస్త్రాలు చాలకున్నవి. వస్త్రములపంపకం, ఆహారధాన్యాల పంపకం కంట్రోలు అధికారమంతా ఇండియా ప్రభుత్వం వశమయియున్నది.

పంపిణీ విధానంలో అచ్చటచ్చట లోపాలుండవచ్చును.

అవి అమలుజరిపే ఉద్యోగులు తాము ప్రజాసేవకుల మనుకోక పొంకులు మనుకుంటున్నందున, పొరబాటులు రావచ్చును. ఉద్యోగులు, ప్రజలు వర్తకులు అందరు జనబాహుళ్యంయొక్క మేలే ప్రధానమును కొని సహకారంతో పనిచేస్తే, మేలు చేకూరును. ఖాదీ సహకార సంఘాలలో లాభం తీయుట ప్రధానోద్దేశం కాదు. అందుకే యీసంఘాలను నేను ప్రోత్సహిస్తాను" అని ప్రధాని తెలిపెను.

ఎం. భక్తవత్సలంగారు, స్వరాజ్యాన్ని నిలిపి ఉంచుశక్తి గాంధిగారి నిర్మాణకార్యక్రమమే యివ్వగలదనిరి.

రామకృష్ణయ్యగారు, పి. ఎం. ఆదికేశవులునాయకరుగార్లు ఉపన్యసించినాక, లిమిటెడ్ కంపెనీ కార్యవర్గంసభ్యులు ఎన్నుకోబడిరి.

మద్రాసు ప్రభుత్వ వస్త్రవిధానంపై త్వరలో ఒక ప్రకటన జరుగవచ్చు

బళ్లారి జిల్లా పర్యటనసందర్భంలో పారిశ్రామికమంత్రి శ్రీ సీతారామరెడ్డి ఉపన్యాసం

బళ్ళారి, ఏప్రిల్ 6: మద్రాసు ప్రభుత్వమువారు త్వరలో ఇరుకు కాళ, మిగిలిన లోహములపై కంట్రోలు ఉంచవలెనా లేదాఅనే సమస్యను పరిష్కరించవేదరని నేడిచ్చట పారిశ్రామికమంత్రి హా. సీతారామరెడ్డిగారు చెప్పిరి.

నిన్న మొలగవెల్లి, హోలహార్వి, హద్దగేరి గ్రామములను రెడ్డిగారు సందర్శించిరి.

మొలగవెల్లిలో లక్ష్మీరెడ్డిగారి ఆధిపత్యమున, జరిగిన బహిరంగసభలో, సీతారామరెడ్డిగారి క్రొల హరిజనులకు నీరు, నివేశస్థలములు, పనులులేక మిక్కిలి బాధగానున్నదనిచెప్పగా, లక్ష్మీరెడ్డిగారు హరిజనవాడ సమీపమునున్న తమస్వంత బావిని వారు స్వేచ్ఛగా నుపయోగించుకొనుమని ప్రకటించిరి. తుంగభద్ర ప్రాజెక్టు పనులు యీ జిల్లాలో విరివిగా ప్రస్తుతము సాగుచున్నవికాన, హరిజనులందులో చేరి తమ నిర్వ్యాపారత్వమును నిర్మూలించుకొన తగునని మంత్రిగారుసలహానిచ్చిరి.

స్వగ్రామమగు హోలహార్విలో సీతారామ రెడ్డిగారికి మేళతాళములతో గొప్ప స్వాగత మొసంగబడెను. వయోవృద్ధులగు వారితల్లిగారి ఆశీర్వచనములను రెడ్డిగారు పొందుట హృదయరంజకముగ నుండెను. హద్దగేరిలో పౌరసభలో ప్రసంగించుచు మంత్రిగారు కాంగ్రెసుసంస్థలో కలతలు పోయి, రానున్న సంపూర్ణస్వాతంత్ర్యమును చూరగొన, దృఢమగు ఐక్యత ఏర్పడవలెనని హెచ్చరించిరి.

రాఘవ స్మారకసంఘము

నిన్న పాయంత్రం బళ్లారికి వచ్చి, మంత్రిగారు, స్థానిక మ్యూక్‌స్టేడియంలో జరిగిన రాఘవాచారి స్మారకసంఘమువారి సభలో పాల్గొనిరి. ఈ సభలో శ్రీ మ్యూక్ అనంతరామన్, -కలెక్టరు- బాసీల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కె. సంజీవమూర్తిరావు, దొడ్డనగౌడ, ప్రొఫెసర్ ఆర్. వి. జాగీర్‌దార్ (ధార్వాడ) మున్నగు ప్రముఖులు ఉపన్యసించుచు, నాట్యకళా కోవిదుడగు శ్రీ రాఘవాచార్యులగారి అప్రతిమాన భావప్రకటనా చాతుర్యమును కొనియాడుచు, ఉచితరీతి వీరికి స్మారకము నేర్పరుచుట విధ్యుక్త ధర్మమని చెప్పిరి. వెంటనే ఒక నాటకశాల నిర్మాణమునకు తగిన ధనము చేకూర్చవలెనని జాగీర్‌దార్‌గారు దుర్యోధించిరి.

నేడురయం, మజ్జనజ్జనవ్యాయామశాల ఆవరణలో పతాకోత్సవములో పాల్గొని, పిమ్మట సీతారామరెడ్డిగారు సాంబమూర్తి మైదానంలో జాతీయవారమును ప్రారంభించిరి. త్రివర్ణ పతాకము నెగురవేసిరి. బళ్లారి కాంగ్రెసు సంఘాధ్యక్షులగు ఎ. వీరాస్వామిగారు క్లుప్తముగా ఉపన్యసించిరి.

పిమ్మట తమ గృహములో మంత్రిగారు స్థానిక కాంగ్రెసువాదుల సమావేశము జరిపిరి.

రాయలసీమ సభ రాయబారం

రాయలసీమ మహాసభపరముగా, శ్రీ డి. ఎస్. హనుమంతరావు, మృత్యుంజయశాస్త్రి మున్నగు నాయకులు ఒకరాయబారము తెచ్చిరి.

రాయలసీమకు ఇంకా ఎక్కువ ప్రాతినిధ్యము మంత్రివర్గములోను, ప్రభుత్వపు ఉద్యోగాలలోను, విద్యాసంస్థలలోను వెంజనే కలుగజేయుటయు మంత్రిగారు శాయశక్తుల కృషిచేయుమని రాయబారము వారిచ్చిన విజ్ఞాపనలో చెప్పబడెను.

ఉద్యోగులలో చాలామంది లంచగొండితనము, దురహంకారము, అయోగ్యతమున్నగు వానికి లోనై ఉన్నారు. జిల్లా ఆఫీసర్లకు వీటి నడంచుటకు హక్కునిచ్చి, పలహాసంఘములను అనధికార వర్గముతో ఏర్పాటుచేయవలెను. వస్త్ర విధానములో మార్పు జరుగవలెను. రాయలసీమను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్చరాదు. ప్రత్యేక విశ్వకళా పరిషత్తును, రాయలసీమ కేర్పరుపవలెను. రాయలసీమలో నున్న ప్రభుత్వోద్యోగులను అన్నిటిని ఈ జిల్లాలోనివారికే ఇవ్వవలెను అని కూడా విజ్ఞాపనలో నున్నది.

ఈ విజ్ఞాపనమునకు సమాధాన మొసంగుచూ సీతారామరెడ్డిగారు తమ నాయకులయిన రామస్వామి రెడ్డియార్‌గారికి విజ్ఞాపనలో వారికి చెందిన అంశములనుగూర్చి వేదింతునునిరి. రాయలసీమకు ప్రతిపత్తి నొసంగుట విషయమును తమ తోడి మంత్రులకు తెల్పెదమనిరి. ఇప్పుడు ఉద్యోగములకు దరఖాస్తులను పిలచునప్పుడు "ఆంధ్ర" "అరవ" భేదములను పాటించుట లేదనియు, ఉద్యోగములు చాలాభాగం తాత్కాలికమైనవనియు, విశ్వకళాపరిషత్తు విషయమైతన వారిఏమిటి ఇచ్చటి భావములను వెలిబుచ్చుకొనవలసినదనియు, అధికాభిప్రాయము సమసరించి ఇట్టి సమస్యలు పరిష్కరింప బడుననియు, లంచగొండితనము మున్నగు దోషములను తగ్గించుట అట్లుండగా, వీటి నిగురించి వచ్చిడి ఫిర్యాదులను తగ్గించుటకైన వీలుండునట్లు, కొన్ని ఉదాహరణ పూర్వకమగు సమాచారములను ప్రజానీకము తెలుకంద చేయవలెననియు, రాయలసీమలో పిటిషన్ఫ్యాక్టరీకి అనుజ్ఞ అయినదనియు, ఇదమిద్ధమని ప్రణాళికలను తమకు కొన్ని ఇచ్చినచో, సహాయము చేయబడుననియు, ఉదాహరణగా ప్రజలకు భూమి వసతి, చౌకధరకు విద్యుచ్ఛక్తి, నీటివసతి, ప్రభుత్వమువారు మంచి కంపెనీల మూలధనములో కొంత పాల్గొనుట మున్నగు ప్రజోపయోగస్కీములు తయారుకావలెననియు మంత్రిగారు, మాటలలో తెలిపిరి. పల్లెటీశాఖలో చేయనున్న నూతనోద్యోగములు "డబ్బుదండగ" అని విజ్ఞాపనలో అన్నదానికిని ప్రస్తావించుచు, యీ అంశము కూడ, మిగిలినవాటితో కలసి, ఆలోచింతుమనిరి.

గ్రామసంఘముల నియామకమును శాసనసభ్యులకే ఇవ్వవలెనని అన్న అంశముపై, పక్షములవారి సమస్య ఉత్పన్నమగుననియు, కావున అధికారులే యీపనికి తగియుందురేమో అనియు, వస్త్రవిధానముపై త్వరలో ఒక ప్రకటన జరుగుననియు మంత్రిగారనిరి.

హిందూ మహాసభ తీర్మానం

[1 వ పేజీ తరువాయి]

చేతులలోఉన్న అధికారమును భారతీయులకు ఒప్పజెప్పి వెళ్లిపోయే లోపుగానే హిందూ బెంగాలు రాష్ట్రమొకటి ఏర్పడి ఒక తాత్కాలిక ప్రభుత్వవర్గము కూడా ఏర్పడవలెను. ఈ తాత్కాలిక ప్రభుత్వవర్గమునకె బ్రిటిషువారు అధికారమును ఒప్పజెప్పవలసియుండును.

ఈ కొత్తరాష్ట్రముయొక్క సరిహద్దులు నిర్ణయింపబడినతోడనే యీ ప్రాంతానియోజకవర్గములకు చెందిన బెంగాలు శాసనసభలోని హిందూసభ్యులు ఈ ప్రాంతాన్ని ఒక ప్రత్యేక రాష్ట్రంగా విభజించవలెనని కోరుచు బెంగాలు శాసనసభలో తీర్మానమును ప్రతిపాదించవలెను. అవసరమైతే సదరు సభ్యులు బెంగాలు శాసనసభలోనుండి లేచివచ్చి వేరొక కొత్త శాసనసభ్యవర్గంగా ఏర్పడవలెను.

అయితే యీ విధంగా హిందూ బెంగాలు రాష్ట్రమును, మహమ్మదీయ బెంగాలు రాష్ట్రమును విడదీయవలెనని కోరుటవల్ల పాకిస్తాను సిద్ధాంతమును హిందూ మహాసభవారు ఆమోదించుటలేదు. ఎందుచేత నన, మహమ్మదీయ బెంగాలు రాష్ట్రం కూడా యావద్భారత కేంద్ర యూనియనుప్రభుత్వమునకు లోబడి యుండవలెననియే హిందూమహాసభ కోరుచున్నది.

హిందూమహాసభవారు మరొక తీర్మానమును కూడా యీ క్రిందిరీతిగా చేసిరి.

బెంగాలులో యిప్పుడేర్పడి యున్న ముస్లిం లీగు మంత్రివర్గము యెడల హిందువుల కింతమాత్రము విశ్వాసము లేదు. కాబట్టి ప్రస్తుత మంత్రివర్గము తొలగిపోవలెనని యీసభ కోరుచున్నది. బెంగాలు రాష్ట్రమునకు రెండు ప్రాంతాలకు విడివిడిగా వర్తించగల రెండు మంత్రివర్గములు ఏర్పడవలెను.

అస్సాం రాష్ట్రములో ముస్లింలీగు పార్టీవారు హిందువులపై దౌర్జన్యములను సాగించెదమని బెదరించుచున్నారు. అస్సాం గవర్నమెంటువారు యీ విషయములో చాలా కఠినంగా వ్యవహరించి దౌర్జన్యములను నివారించవలెను.

వి. డి. సవర్కరుగారు యీ సభకు యీక్రిందిరీతిగా సందేశమును పంపిరి:—

పశ్చిమ బెంగాలును విభజించి హిందూ బెంగాలురాష్ట్రముగా ఏర్పాటు చేయవలెను. అస్సాములోనికి అక్రమంగా ప్రవేశించిన మహమ్మదీయులను వెళ్ళగొట్టవలెను.

పంజాబులో హిందువులు సిక్కులగల ప్రాంతమును ప్రత్యేకంగా విభజించవలెను. ఈ విధంగా దేశంలో 10 హిందు రాష్ట్రములు ఏకకూటంగా ఏర్పడగలవు. ఈ హిందూ రాష్ట్రముల మధ్యపడి పాకిస్తాను ప్రాంతాలు నలిగిపోగలవు. లీగు రాష్ట్రాలలోని హిందువులను ఏ విధంగా గౌరవిస్తారో అదే విధంగా హిందూరాష్ట్రాలలోని మహమ్మదీయులుకూడా గౌరవింపబడెదరని నెల్లడి చేయవలెను.

ఢిల్లీప్రాంత విభజనము

నూరు చదరపుమైళ్ల విస్తీర్ణము సర్వనాశనము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: ఢిల్లీ నగరానికి చాలా దగ్గరలో ఇరవైరెండు గ్రామాలు మతకలహాలవల్ల తగలబడిపోయినవి. తొంభైమంది కనిపయిగా చచ్చిపోయినారు. ఇదంతా ఒక గడ్డిగుడిసెలు దొంగిలించుకొనిపోయినందువల్ల జరిగింది. దొంగిలించుకొనిపోయిన తిమ్మిగేదెను హిందువులు పట్టుకొన్నారు. అంటె హిందువులు కసితీర్చుకోడానికి తయారుఅయినారు. నూటయాభైమందికాకా గుమిగూడినారు. ఈ సంగతి పోలీసువారికి తెలియవచ్చి ఎక్కడికి వెంటనే పరుగెత్తుకొనివచ్చి డెత్తయి అయిదుమంది

4

T 128

టెనార్ ఉత్తమమైన సిగరెట్టని ఉపయోగించు ప్రతివారికిని తెలియును

JAMES CARLTON LIMITED LONDON

ధన్వంతరి వైద్యశాల

హెడ్ ఆఫీసు.

తోడుపూజ (తిరువాన్కూరు)

బ్రాంచీ: 57, తంబుచెట్టి వీధి, మద్రాసు

ఇతర బ్రాంచీలు

బ్రాంచీలు అలెప్పి, ఆల్వాయి, అత్తింగల్, కొచ్చిన్, కాలికట్, చెంగనచెర్రి, యిడప్పల్లి, యిర్నాకులం, యెరట్టుపేట, కాయంకులం, కంజార్, కొట్టాయం, కొత్తరకార, కొత్తమంగలం, కొత్తట్టుక్కులం, మావెలికార, ముండకాయము, మువట్టుపూజ, నగర్‌కోయిల్, నెయ్యట్టింకార, పళని, పరూర్, పెరంబవూర్, పిరోవ్, పొంకున్నం, పూంజార్, పొంరలం, పునలూర్, క్విలాన్, షెర్‌టాలై, తక్కాలం, తిరువల్ల, త్రిచూరు, త్రివాండ్రం, త్రిపునిత్తుర, త్రివేంద్రం, వైకం, వడకాంచేరి.

మా ప్రసిద్ధౌషధములు

చ్యవనప్రాశ

దేహమునకు, నరములకు మంచి పటుత్వమిచ్చి, ఊపిరితిత్తులు, గుండె జబ్బులను నివారించు టానిక్. పేయేలపై ఈ చ్యవనప్రాశ వాడినచో, శరీరము యావత్తు చక్కబడును.

క్షీరబల

101 సార్లు ఆవర్తితము

ఎటువంటి స్థితిలో నున్న కీళ్ల వాతము నైనను పోగొట్టి కొద్ది కాలములో శరీరమునకు మంచి పటుత్వమిచ్చును. కోరినవారికి ఇంగ్లీషులో గాని మళయాళంలో గాని క్యాటలాగు ఉచితముగా నంపుదుము.

మా ప్రసిద్ధౌషధములు

కుంతలకాంతి

మంచి హెయిర్‌టానిక్కు. చక్కని కురులను పెంచును. చుండ్రు, తలవెండ్రుక లూడుట, పోగొట్టును. మెదడుకుచల్లదనమిచ్చును. హాయిగా నిద్రపట్టించును. జ్ఞాపకశక్తి వృద్ధిపరచును. సహజమైన తలవెండ్రుకల అందమును, ముఖలావణ్యమును నిలబెట్టుకొనుటకు స్త్రీలకిది వరప్రసాదము.

బాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

ధన్వంతరి వైద్యశాల

H.O. THODUPUZHA, (TRAVANCORE STATE)



పలాసాలో శ్రీరంగాగారి ఉపన్యాసాలు

కాంగ్రెస్‌సేవకులకుఆహ్వానం

పలాసా, ఏప్రిల్ 5: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. జి. రంగా గారు 9, 10, 11 తేదీలలో ఇక్కడి కాంగ్రెస్ సేవాదళ ఉద్యోగుల శిక్షణ శిబిరంలో రాజకీయాలు, ఆర్థిక విషయాలు గురించి ఉపన్యాసాలిస్తారు. ఈ సందర్భంలో అన్ని జిల్లాలకాంగ్రెస్ సేవకులూ, సానుభూతిపరులూ, జిల్లా, తాలూకా, పట్టణ కాంగ్రెస్ సంఘాల సభ్యులూ వచ్చి ఆయా విషయాలు విని తెలుసుకొనవలెననీ, వచ్చేవారు ఉ. వి. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షునివద్ద అనుమతి తీసుకొని ఉపన్యాసాలకు హాజరు కావచ్చుననీ ఉ. వి. జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి హరిహరరావు గారు వ్రాస్తున్నారు.

కిసాన్ కాంగ్రెస్ సేవకుల సభ

11 తేదీ సాయంత్రం అడేబోట జిల్లా కిసాన్, కాంగ్రెస్ సేవకుల సమావేశంలో రంగాగారు కిసాన్ మజ్దూర్ సమస్యలను గురించి ఉపన్యసిస్తారనీ, జిల్లాలోని కిసాన్, కాంగ్రెస్ సేవకులూ, సానుభూతిపరులూ అందరూ రావలసిందనీ ఉ. వి. జిల్లా కిసాన్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుండరీ కాక్షుడుగారు తెలుపుతున్నారు.

రంగాగారి పర్యటన

రంగాగారు ఈ నెల 11 వ తేదీనుంచి 19 వ తేదీవరకు యీ దిగువ కార్యక్రమము ననుసరించి కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో పర్యటన చేయనున్నారు. ఈ సంచారంలో వారు కాంగ్రెసు సేవాసంఘమునకు నిర్మాణ కార్యక్రమమునకు నిధి వసూలు చేస్తారు. గాన ఆయా జిల్లాలలోని ప్రజలు నిర్మాణ కార్యక్రమ నిధికి సేవాసంఘనిధికి విరివిగా విరాళాలు యిచ్చి తోడ్పడ గోర్తాము. అని కార్యదర్శి ఓబులరెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

11, 12, 13 తేదీలు తూర్పుకృష్ణాజిల్లా 14, 15, 16, తేదీలు గుంటూరుజిల్లా, 17, 18, 19 తేదీలులో నెల్లూరుజిల్లా.

దేశంలో శాంతి సంరక్షణ

సేవాదళాల బాధ్యత

పలాసా, ఏప్రిల్ 2: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ ఉద్యోగుల శిక్షణ శిబిర ప్రారంభోత్సవం నిన్నను జరిగింది. రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ప్రారంభోపన్యాసంచేస్తు ఇల్లా అన్నారు. ప్రపంచంలో యుద్ధాలు అంతరింపచేసేందుకని అంటూనే యుద్ధాలు చేస్తు, శాంతి సూన్యం చేస్తున్నాయి పాశ్చాత్యరాజ్యాలు భారతదేశంలో భారతీయులు ఏకంగా వుండడం సహించలేక పరాయివారే అంతఃకలహాలు రెచ్చగొడుతున్నారు. ఈ మధ్య దేశం వివిధ భాగాలలో జరిగిన కలహాలు, కోట్లాటలు అందరికీ తెలిసినవే. ఇటువంటివి అరికట్టేందుకూ, శాంతి కాపాడేందుకూ కాంగ్రెసు ఏ పక్షానికీ చెందకుండా వుండే సేవాదళాలు స్థాపింప సమకట్టింది. ఈదళాలూ, వాటి ఉద్యోగులూ క్రమశిక్షణతో ప్రజాశాంతిని కాపాడుతూ ప్రజాసేవ చేయవలసివున్నది. ఇందుకు ప్రజలుకూడా సహకరించవలసివున్నది. భారతావని ఏకైక నాయకుడు గాంధిజీ 25 సంవత్సరాలు సాగించిన సత్యాహింసల సమర ఫలితంగా స్వాతంత్ర్యం సమకూరనున్న సమయంలో ప్రజలు శాంతి, సహనాలతో స్వాతంత్ర్య ఫలాలను దూరగొని సుఖ సౌఖ్యాలు పొందవలసివుంది.

తర్వాత శ్రీ రెడ్డిగారు కాంగ్రెస్‌లో చీలికలు కల్గించడానికి వివిధ వర్గాలు చేస్తున్న అక్రమాలను వివరించారు.

శ్రీ గౌతు లచ్చన్నగారు మాట్లాడుతూ ఈ శిబిరంలో శిక్షణపొందేవారు చేయవలసిన పనులు వివరించి, ఈ శిబిరం నడపడానికి తోడ్పడిన ఉత్తర విశాఖపట్నంజిల్లావారికి కృతజ్ఞత వెల్లడించి, నిర్వహణకు ప్రజలు విరివిగా విరాళాలివ్వాలని విన్నవించారు.

ఈ శిబిర ప్రారంభోత్సవం జరుపవలసివున్న మేజర్ సానవాజ్‌గారు కారణాంతరాలవల్ల రాజాలక, శిబిరంలో శిక్షణ పొందేవారు శాంతి సంరక్షణకు చేయవలసిన కృషిని వివరిస్తూ సందేశం పంపారు.

ఎన్. జి. రంగా, శరచ్చంద్రబోస్, అజిత్‌సింగ్, సురేంద్ర మోహనఘోష్, న్యాయపతి నారాయణమూర్తి, దిగుమర్తి రామస్వామి, వడ్లపట్ల గంగరాజు, తిమ్మారెడ్డి, మహారాష్ట్ర, విదర్భ, గుజరాత్, కాంగ్రెస్ సంఘాధ్యక్షులు పంపిన సందేశాలు సభలో చదివారు.

గౌతు లచ్చన్న ప్రకటన

సేవాదళ శిబిరం 65 గురు అభ్యర్థులతో ఆరంభమైనదనీ, పలువురి కోరికపై అభ్యర్థులను చేర్చుకొనే గడువు ఏప్రిల్ 10 వరకూ పొడిగించబడిందనీ గౌతు లచ్చన్నగారు ప్రకటిస్తున్నారు.

దేశారిష్టాలు బాపేటందుకు సహకారసంఘాలే శరణ్యం

సహకారసంఘాలను రద్దుచేయరాదని ప్రభుత్వానికి హెచ్చరిక

ఏలూరు, ఏప్రిల్ 5. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉత్పత్తి వినియోగదారుల సహకారసంఘాలు రైతులకు చాలా లాభదాయకంగా పనిచేస్తున్నాయనీ, ఆ సంఘాలంటే ప్రజాభిప్రాయం చాలా అనుకూలంగా వున్నదనీ వాటిని ఎత్తివేయాలని ఈ మధ్య ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళినవారు ప్రజాభిప్రాయాన్ని వెలిబుచ్చడంలేదనీ ప. గో. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఒక ప్రకటనచేశారు.

ఈ సంఘాలలో చేలకొలది రైతులు భాగస్వాములుగా చేరారనీ, స్వయంగా నడుస్తున్న ఈ సంఘాలను ఇప్పుడు చెడగొడితే రైతులకు అపారనష్టం కలుగుతుందనీ, ప్రభుత్వం స్వప్రయోజనపరుల మాటలువిని తొందరపడి ఏ చర్యా తీసికొనక, ప్రజాభిప్రాయం ఎట్లా వున్నదో సరిగ్గా తెలుసుకోవాలనీ వారిప్రకటనలో వున్నది. ధాన్యసేకరణ మిల్లులవారికి, వ్యాపారస్థులకూ అప్పుచెపుతే ప్రభుత్వానికి నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకాడికి వారు రైతులవద్ద కొనగలరని ఒక వాదం వున్నదనీ, ప్రభుత్వం అనుమతిస్తే, ఈసంఘాలు కూడా రైతులకు ఎక్కువ ధరలు పెట్టగల స్థితిలో వున్నాయనీ, అంతేకాక ఇదివరకు ఈ సంఘాలకు ధాన్యం అమ్మినవారికి కూడా ధరలలోని ఈ తేడాను ఇవ్వగల స్థితిలోకూడా ఈ సంఘాలున్నాయనీ శ్రీ సూర్యనారాయణగారు తమ ప్రకటనలో ఉద్ఘాటించారు. ఈ సంఘాలను రద్దుచేయడం రైతులకు తీరని అపచారం చేయడమేనని వారంటున్నారు. ఈ సంఘాల విషయంలో సంఘాల అభిప్రాయాన్ని ప్రజల అభిప్రాయాన్ని వెలిపుచ్చే నిమిత్తం ఈ 9 వ తేదీన ఏలూరు జిల్లాలోని వివిధ సంఘాల డైరెక్టర్ల సమావేశం జరుగనున్నదనీ, ఈ సమావేశానికి ఈ జిల్లా శాసన సభ్యులనుకూడా ఆహ్వానించడమయినదనీ వారి ప్రకటనలో వున్నది.

ప్రధానివద్దకు రాయబారం

శ్రీ సూర్యనారాయణగారు ఈ రోజున ఈ విషయమై టెలిఫోన్‌ద్వారా ప్రధాని ఓమాండూరు రామస్వామి రెడ్డియారుతో మాట్లాడారు. ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘాల తరపున రాయబారం రాదలచినామనీ, ఫలానా రోజున అని నిర్ణయించవలసినదనీ కోరారు. దాని మీదట ప్రధాని 11 వ తేదిన రావలసినదని చెప్పారు. కనుక ఉ. వి. సహకార సంఘాల డైరెక్టర్లందరూనూ ఆసక్తిఉన్న రైతులున్నూ 10 వ తేదీ రాత్రి మెయిలులో చెన్నపట్నం బయలుదేరవలిసిందనీ 11 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మైసూరు కాఫీకి రావలసిందనీ శ్రీ సూర్యనారాయణగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 3 ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈ కింది విధముగా ప్రకటన చేస్తున్నారు.

పశ్చిమ, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలోని కొందరు శాసనసభ్యులు, మంత్రి డాక్టర్ రాజన్‌వద్దకు రాయబారం నడిపి, వుత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘములు రద్దుచేయవలెనని కోరారు. ఇట్లు చేయుట మంచిదిగాదు. సహకారోద్యమం అన్నిదేశములలో అభివృద్ధినొందుచున్నది. ప్రతిపరిశ్రమ సహకారపద్ధతుల మీద నడుపడం అవుసరమని ప్రజాభిప్రాయముండగా దీనిని రద్దుచేయమని చెప్పడము ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకము. సంఘములు వుంచి అవుసరమైన మార్పులు చేసికోవచ్చును. నేటి ధాన్యంధరలు రైతులకు అన్యాయముగానే యున్నవి. న్యాయమైన సక్రమమైన ధరలను శాసనసభ్యులు రైతులకు ఇప్పించడము వారి విధి. ప్రతిపరిశ్రమ దారుని న్యాయమైన గిట్టుబాటు విచారించి న్యాయమైన విలువ నిర్ణయించుట ప్రభుత్వము వారి విధి. ధాన్యం ధరల విషయములో శాసనసభ్యులందరు ఆందోళన చెయ్యాలనియు, తమ సెన్నుకొన్న అసంఖ్యాకులైన రైతాంగము కోర్కె పాటించవలెననియు కోరుచున్నాను.

దేశారిష్టమైన దోపిడీవిధానము అరికట్టాలంటే సహకారసంఘములు అత్యవసరము. ప్రజాక్షేమకరం. సంఘములు సక్రమమైన పంథాలో నడిపింప ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ప్రారంభదశలో కొంత ప్రయాసపడవచ్చును. కాని తరువాత ప్రయోజనం అమోఘమైనది. రైతులకు న్యాయమైన ధరలనిచ్చి సంఘాల ప్రోత్సహించుట ప్రభుత్వ కర్తవ్యం.

ఏలూరు కాలేజీ యాజమాన్యం

మునిసిపాలిటీ తీర్మానం

ఏలూరు, ఏప్రెలు 1: ఏలూరు పురపాలక సంఘమువారి ఆఖరు సమావేశము నిన్న ఉదయం 9 గంటలకు అధ్యక్షులు రా॥ సా॥ దామరాజు వెంకట్రావుగారి అధ్యక్షతను జరిగింది.

"ఏలూరులోని సర్ సి. రామలింగారెడ్డి మ్యునిసిపల్ కాలేజీవారు, వార్షిక గ్రాంటులు, మొత్తము గ్రాంటుల కోసం ప్రభుత్వంవారి కిదివరలో పంపిన దరఖాస్తుమీద, ఈ కాలేజీ మ్యునిసిపలు సంస్థగా ఉన్నందున, ప్రభుత్వంవారు ఏ విధంగానూ సహాయం యివ్వజాలరనీ, కాలేజీని ఏదైనా ప్రైవేటు మేనేజిమెంటుకు వప్పగిస్తే, యితర ఎయిడెడ్-కాలేజీలకు వలెనే, దీనికికూడా రికరింగు, నాన్-రికరింగు గ్రాంట్లు యిచ్చేవిషయం ప్రభుత్వం ఆలోచించేందుకు వీలుపుతుందనీ తెలియపర్చిన విషయంమీద చర్చజరిగింది. పైన సూచించిన విధంగా ప్రయివేటు మేనేజిమెంటుకు కాలేజీని వప్పగించడానికి, చట్టరీత్యానూ, యితరంగానూ అనేక యిబ్బందులుండడవల్ల ఆవిధంగా వప్పగింప జాలమనీ, ప్రభుత్వంవారి నీవిషయం పునరాలోచించి సహాయం యివ్వవలసిదని కోరుటకూ కౌన్సిలువారు తీర్మానించారు.

తర్వాత కౌన్సిలువారు, వైర్మను శ్రీ రా. సా. దామరాజు వెంకట్రావుగారు కౌన్సిలుకు చేసిన సేవకు తమ కృతజ్ఞత, ప్రశంస తెలుపుతూ, వారి ప్రతిభ, సామర్థ్యము, అకుంఠిత సేవలకను, కౌన్సిలు పరిపాలన ప్రశంసాపాత్రంగా నిర్వహింపబడినదని అభిప్రాయం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

లోగడ పాకీవాండ్ర సమ్మె సందర్భంలో అధికంగా సేవచేసిన శానిటరీ ఇన్స్పెక్టరు శ్రీ జి. నరసింహస్వామిగారియొక్కయు, కౌన్సిలు మీటింగు గుమాస్తా శ్రీ కె. రామచంద్ర రావుగారియొక్కయూ సేవలను కూడా ప్రశంసిస్తూ తీర్మానించారు.

స్వ. వి.

మంచి రికార్డులకు తగినవి

SONGSTER GRAMOPHONE NEEDLES



బ్యాండు చిందరేద మూడు

కిలోగ్రాము 1/4

ఫీబరిటిల్ 200 టిన్ రు 1/-

క్రాంపికర్ 100 టిన్ రు 2/-

గోల్డన్‌పికర్ 100 టిన్ రు 2/-

ఇండియాలో పంపిణీదారులు:

స్కాట్ అండ్ పిక్‌స్టాన్ లిమిటెడ్., 11, ఫ్రీడమ్ ఇండియా స్ట్రీట్, కలకత్తా.

Manufactured by STEAD'S CO. LTD. SHEFFIELD. Eng.

గనేరియా మిక్చర్

పెగరోగముపను గ్యారంటీగా నడుపును.

సీసా 1-8 రు. 3-0-0.

దుర్గా మెడికల్ హాల్, బెజవాడ.

ఉత్తమ శైవమత గ్రంథము

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా॥ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్షా, పురాతన, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత నిర్దుష్టముగ ఈ గ్రంథము నిదివర కెవ్వరును ప్రచురించి యుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠిక కూడ కలదు.

ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాసు.

ఉచితము ఉచితము



ఆటోమటిక్ ఆరుగుళ్ల పిస్తోలు లైసెన్సు అవసరం లేదు.

సాటకాలు, సినిమాలకు, అపాయ సమయములలో దొంగలను భయపెట్టడానికి మంచి వుపయోగకరము. ప్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరు వలె వుంటుంది. సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలంకారపు గుండ్లు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ అక్సిడైజ్డు నెం 666 రు, రు 10/- అదనము రు 1/2/-లు. ప్రతి ఆర్డరుతో రివాల్వరు నూనె బుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE, (A. P. M.) P. B. 61, (LAHORE)

పసిపిల్లలకు పరమప్రసాదిని

పిల్లల శివరుష్టిను వ్యాధులకు

జమ్మివారి లివర్‌క్యూర్

కెమిస్టులంగరివద్దను దొరకును.

2 రకముల ఔషధములూ

ఉన్నారి ముదరని పొరారణరుగ్మతలకు

ఉత్రమాదకరమైన లక్షణములు కలిగిన కఠినమైన వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్య & సన్సు హెడ్ ఆఫీసు మైలాపూరు మద్రాసు.

దీనితో ప్రపంచం మీ వద్దనే వుంటుంది

Airmec

ఎయిర్‌మెక్ రేడియోలు

మాడల్ ATS 535 W రు. 475 | మాడల్ ATS 536 W రు. 495

మద్రాసు ప్రెసిడెన్సీ, తిరువాన్కూరు, కొచ్చిన్, హైద్రాబాదు సంస్థానములకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు మైసూరు యేజన్సీస్, లిమిటెడ్., 18 అంగప్పనాయక్ వీధి, జి. టి. మద్రాసు.

మైసూరు ఎయిర్‌మెక్ లిమిటెడ్.

16 రోజుల్లో 1 అంగు మొదలు 4 అంగు వరకు ఎత్తు పెరుగగలవని హామీయిచ్చుచున్నాము. మీరు పొట్టగానుంటే, కారణం, మీ దేహములోని 200 వృద్ధిగ్రంథులు పనిచేయకుండుటయే. టాల్సిపైన్ వేసికొనిన వెంటనే వీటిని సిద్ధం. యీ గ్రంథులను ప్రబోధించి 16 దినములలో మీ ఎత్తును హెచ్చించును. టాల్సిపైన్ బిళ్లలు, ఇంగ్లండులో ఒక ప్రసిద్ధ లేటరీలో తయారగును. రోజుకు 2 బిళ్లలు చొప్పున 16 దినములు వాడినచో మీ పెరుగుదల మీకే తెలియగలదు. ఈ అద్భుతమైన ఔషధము వేసుకొనేటప్పుడు అనేకమంది జీవితసాఫల్యమునకు కారణమైనది.

టాల్సిపైన్ గ్లాండ్‌పుడ్ ప్రతిష్ఠాత్మకమైనది. పూర్వీ పద్ధతిగూడ వంపబడును. వాడకరకు అనుకరణము నిరాకరింపుడు. "టాల్సిపైన్" పేరు చూడుడు.

ఒక ప్యాకెట్టు రు 5/8. తపాలా, ప్యాకేజీఖర్చులు ప్రత్యేకముగా రు 1/-. దినదినము వచ్చు వేలకొలది ఆర్డర్లతోపాటు, అనేక యోగ్యతాపత్రములు గూడ మాకు అయాచితముగ వచ్చుచున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS

డిస్ట్రిబ్యూటరులు:
ది బ్రిటిష్ ట్రేడింగ్ కంపెనీ,
లైసెన్సుడ్ ఫార్మస్యూటికల్ డీలర్సు అండ్ మాన్యుఫాక్చరర్సు డిపార్టుమెంట్ నెం. AT 20, కాండీ హౌస్, మియర్ వెదర్ రోడ్, టాజ్ (ఎదురుగా) బొంబాయి.

ఇండియన్ బ్యాంకు లి.
మదరాసు.

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను యిపుడు సీజన్ డిపాజిట్లు రు 10,000/-లు అంతకు పైమొత్తములకు, మూడు మొదలు విడు నెలలవరకు దిగువ వడ్డీరేటుకు తీసికొనబడును.

8 నెలలకు పాలుకు 2¼%
4,5 నెలలకు ,, 2½%

అటువంటి డిపాజిట్లు 1947 సెప్టెంబరు 30 వ తేదీ తరువాత నిలవవుండ నీయబడవు.

ఎస్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

ఎగ్జిబిషన్
తేనాంపేట, కాంగ్రెస్ గ్రౌండ్సు.
మంగళవారము 8-4-47 సా॥ 6 గంటలకు
ఆర్. టి. కృష్ణమూర్తి & ధకలక్ష్మి
నాట్య ప్రదర్శనము లు
రేట్లు రు. 1, అ. 8.
"జాతీయ విద్యాదినము"
గ్రౌండ్సులో A. I. R. తాలూకు కన్నగారిచే జాతీయగీతాలు పాడబడును.
1947 ఏప్రిల్ 10నుండి 14 వరకు
ప్రత్యేక సంగీత ఉత్సవము
సీజన్ టిక్కెట్లు రు. 10, 5, 8
బుకింగు తెరవబడినది.

ఆమె తుంటి నొప్పి వారంలో పోయింది
కృష్చన్ మొదటి మోతాదు గుణమిచ్చింది

ఇప్పు డామె దినక్రమంలో "అచిటికెడు మోతాదు" నెన్నడూ మరవదు

ఆరుసంవత్సరాలక్రితం ఆమెకు తుంటి నొప్పివచ్చినపుడు దాదాపుకదలలేకపోయేది. ఆమె కృష్చన్ అనేక చికిత్సల తరువాత ఉపయోగించింది. తక్షణమే బాధపోయింది. వారందినాలలో ఆమెతుంటినొప్పిపోయింది.

ఆమె వ్రాస్తున్నది: "ఆరేళ్ల వెనుక నేను తుంటినొప్పితో మూలపడ్డాను; కదలలేకపోయేదాన్ని. అన్ని మందులూ పుచ్చుకున్నాను; కాని ప్రయోజనం లేకపోయింది. అప్పుడు కృష్చన్‌సాల్టులు తీసికొన్నాను. మొదటిమోతాదే వెంటనే గుణమిచ్చింది. వారంరోజులయేసరికి నాకు పూర్తిగా నయమైంది. ఇప్పుడు నేను ప్రతిదినం ఉదయానే ఒకకప్పు వేడినీళ్లలో చిటికెడుకృష్చన్ కలిపి పుచ్చుకుంటాను. ఉదయం నరగంటలకు లేచిదాన్ని రాత్రి 11 గంటలకు నడుంవాలుస్తాను. నా వయస్సిప్పుడు 52, కాని ప్రతివారూ నేను 32 ఏళ్లదానివలె కనబడుతానంటారు."

—(గం.భా.) యస్.యి.ఆర్.

మీరు నడుంనొప్పితో బాధపడుతూంటే కృష్చన్ సాల్టులు తీసికోవటంవల్ల తప్పక గుణం పొందుతారు. కృష్చన్ అనేక ఖనిజ లవణముల మిశ్రమం. అది మలమూత్రములను రెంటినీ చురుకుగా వెడలజేస్తుంది. కనుకనే దేహమంతటినీ పూర్తిగా పరిశుభ్రపరుస్తుంది. దినక్రమంలో అచిటికెడు మోతాదు మీలోపలి అవయవాలన్నిటినీ వాటి నిత్యవిధులలో సక్రమంగా ఉంచుతుంది. కృష్చన్‌సాల్టులు పెద్ద కెమిస్టులందరి వద్దను, పెద్ద స్టోరులలోను దొరకును.

టెండరు
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
సీకాయ సప్లై చేయుటకు
టెండరు

1947 జూన్, జూలై మాసములలో 100 టన్నుల సీకాయ సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, కవరుమీద "GS/OR/252/48" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పేమాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/-వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ అడ్రసుకు పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పేమాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీషియల్ రసీదును చూపించి, దిగువసంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, సరుకు సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరుఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొనుఆఖరు తేదీ 8-4-47 సాయంత్రము 3 గంటలు.

Madras 3-4-47 } Dy. GENERAL MANAGER. (Grain Shops.)

WANTED

WANTED BY LARGE European Firm, for their Branch Office in Bengal, near Khargpur, efficient and Hard-working Stenograwhers. Basic salary Rs. 90/-per month plus Rs. 40/- Dearness Allowance. Good psosyects night men. Apply statiug age, qualifications, and caperience etc. to Box No. 687 C/o Andhra Patrika, Madras.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras

పాకిస్థాన్ ముస్లిములకే అపకారహేతువు
డాక్టరు రాజేంద్రప్రసాద్ ఉపన్యాసము

కిషన్‌గంజ్ (పూర్ణియా జిల్లా) ఏప్రిల్ 6: "స్వాతంత్ర్య పోరాటము అయిపోయిందని కాంగ్రెసువారు ఊరుకొనరాదు" అంటూ డాక్టరు రాజేంద్రప్రసాద్ బీహారు రాష్ట్ర రాజకీయ సమావేశములో అధ్యక్షోపన్యాసము చేస్తూ చెప్పినాడు. "వర్గ వైషమ్యాలు పోగొట్టడానికి కాంగ్రెసు చేయకలిగిన పనిని అంతా చేస్తూఉంది. అయితే ముస్లిములీగు వారు వారి కోర్కెలలోఉన్న న్యాయాన్ని అయినా తెలియచేయకుండా పాకిస్థాన్ స్థాపనము అంటున్నారు. ఈ పాకిస్థాన్ సిద్ధాంతాన్ని నేను పరిశీలించి చూచినాను. పాకిస్థాన్ స్థాపనము వల్ల భారతదేశానికేకాకుండా ముస్లిములకున్ను అపకారము జరుగుతుంది. ముస్లిములు అధికసంఖ్యాకులుగాఉన్న ప్రాంతము అంతా ముస్లిములకు కావలసినట్లయితే హిందువులు ఎక్కువగాఉన్న ప్రాంతాలు హిందువులకు కావలసి ఉంటవి. ముస్లిము లీగువారు కోరేప్రకారము అంగీకరించేట్లయితే బెంగాలురాష్ట్రములో నూటికి నలభైఅయిదుమంది హిందువులు ఉంటారు. పంజాబులో ఇంకా ఎక్కువమంది ముస్లిమేతరులు ఉంటారు. అప్పుడు హిందూస్థాన్‌లో ఉండే ముస్లిములకన్నా పాకిస్థాన్‌లోఉండే హిందువులు మంచిస్థితిలో ఉంటారు. ఏమంటే హిందూస్థాన్‌లో ఉండే ముస్లిములు అత్యల్ప సంఖ్యాకులుగా ఉంటారు."

పంజాబు విభజన
రాయబారములు ప్రారంభించుటకు సిక్కులు సరతు

లాహోరు, ఏప్రిల్ 5: 'పంజాబులో మామూలు పరిస్థితులు, శాంతియుతమగు వాతావరణము యేర్పడగానే పంజాబు విభజనమును ప్రాతిపదికగా గైకొని రాయబారములు జరుప సిక్కులు సంసిద్ధులై యుందురు. పంజాబు విభజన మొక్కటే తాత్కాలిక, శాశ్వత సమస్యా పరిష్కారమునకు మార్గముగా కనిపించుచున్నది' అని సిక్కు నాయకులగు సర్దారు స్వర్ణ సింగు, సర్దారు ఉజ్జలసింగుగారు అసోసియేటెడ్ ప్రెస్ వారితో ముచ్చటించుచు ఉద్ఘాటించిరి. పంజాబు మంత్రివర్గ నిర్మాణము విషయమై ముస్లిమ్‌లీగు నాయకులు గావించిన ప్రకటనకు సమాధానంగా వీరు పై విధంగా చెప్పిరి.

అంత్య పరిష్కారమునకు వచ్చుటకు పంజాబు లీగునాయకులు లీగు మహానాయకుల అనుమతి పొందినప్పుడే యిట్టి రాయబారములను ప్రారంభింప వీలగునని ముస్లిమ్ లీగు డాక్టరు నాగారు విమానములో బొంబాయి వెళ్లియుండినప్పటికి యిట్టి అధికారము వారికి లభించియుండలేదని ఈ సిక్కు నాయకులు చెప్పిరి.

పంజాబులో యింకను అల్లరులు జరుగుచుండగా అల్లరుల నడంచుటకు అధికారులు ప్రయత్నించు చుండగా లీగు వారు అధికారములోనికి వచ్చుటకుగాను ప్రజాసత్తాకము విషయమై రాజ్యాంగ సంబంధమగు ఆచారముల విషయమై సూక్తులు పరిచుచున్నారని పంజాబులో నెలనుండి జరగుచున్న ఘోరములనుబట్టి చూచినను, సరిహద్దు రాష్ట్రములోను ఆసాములోను లీగువారి ప్రవర్తనను బట్టి చూచినను వారిట్టి సూక్తులను ఏకగ్రవు చెట్టుచుండుట వింతగా నున్నదని సిక్కు నాయకులనుచున్నారు.

పంజాబులో ఎన్నికలు జరుపవలెనని ముస్లిమ్‌లీగు గావించిన సూచన విషయమై ప్రస్తావించుచు పంజాబులో లీగుకు అన్ని పార్టీలకంటె యెక్కువ సంఖ్యాబలము వున్నదనువాదము నిలువజాలదని, తమ సంఖ్య యెంతో లీగునాయకులు తెలిపియుండలేదని, ఇందువల్ల వారికి పంజాబు ఎసెంబ్లీలో మెజారిటిలేదని స్పష్టమగుచున్నదని సిక్కునాయకులనుచున్నారు. ప్రస్తుత అల్లకల్లోల స్థితి ఎన్నికలవల్ల హెచ్చునని, ఈ ఎన్నికల ఫలితము పంజాబు ప్రజ లెదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరింపదని వారనుచున్నారు.

ద్వేషభావమును, ప్రత్యేక భావమును పురికొల్పియుండుటచే లీగువారు పరిపాలనాబాధ్యత వహించుహక్కును గోల్పోయిరని ఈ సిక్కు నాయకులు చెప్పుచున్నారు. లీగువారు మైనారటీలకు విశ్వాసము కలిగించలేదని, అల్లరులను ఖండింపనైనాలేదని చెప్పుచు తమ మతస్థుల అమానుష, నీచకార్యములను వారు బహిరంగంగా ఖండింపవలెనని కోరుచున్నారు.

(అ. ప్రె.)

ఇండొనీషియా ఆర్థిక రాయబార వర్గం
డా॥ పారీర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: ఇండొనీషియా భారతదేశాల మధ్య పరస్పర వాణిజ్యసంబంధాలను ఏర్పాటు చేసుకోడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం, ఇండొనీషియానుంచి ఒక ఆర్థిక రాయబారం అతిశీఘ్రంలో ఇక్కడికి వస్తుందని ఇండొనీషియా ప్రధాని డా॥ పారీర్ సోడొకా ఇంటర్వ్యూలో చెల్లడించాడు. డా॥ పారీరు ఆయనవెంట వచ్చిన ఇతర మంత్రులు కొన్ని రోజులుగా ఈ విషయమై పండిట్ నెహ్రూతోనూ కొంత మంది ప్రభుత్వోద్యోగులతోనూ ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతున్నారు.

భారతదేశంతో చేసుకున్న బియ్యపు ఒడంబడిక గురించి ప్రస్తావిస్తూ, గత మహాయుద్ధంలో భారతదేశంనుంచి జావాకు ట్రక్కులు పంపకాలంలో రాలేదనీ, అందువల్లనే అనుకున్న సమయానికి బియ్యం ఎగుమతి చేయడానికి వీల్లేకపోయిందనీ పారీర్ చెప్పాడు. ఇప్పటికీ ట్రక్కులను మరమ్మతు చేయడానికి తమ దేశంలో కావలసిన పరికరాలూ సామగ్రి లేవనీ, అయినప్పటికి ఎలాగో అలాగు ఏప్రిలునుంచి బియ్యం సాధ్యమైనంత వేగంగా లేవులకు రవాణా చేయడానికి ప్రయత్నిస్తామనీ పారీర్ అన్నాడు.

డా॥ పారీర్ ఇవాళ గాంధీ మహాత్ముణ్ణి సందర్శించాడు. ఇంత పక్వమైన వయస్సులోకూడా గాంధీజీ ఇలా జనసమ్మర్దంతో చలాకీగా ఉండడంచూసి తాను ఆశ్చర్యపోయినాననీ గాంధీజీ తనకాళ్ళ 55 ఏళ్ల కుర్రవాడులాగా కనిపించాడనీ ఆయన అన్నాడు. డా॥ పారీర్ ఇవాళ లార్డు మౌంట్ బాటెన్‌తో కలిసి విందారగించాడు. రాత్రికి సెదర్లాండ్స్ కన్నల్ జనరల్ అయిన జనరల్ వింకిల్‌మన్ గృహంలో భోజనంచేస్తాడు. పండిట్ నెహ్రూనుకూడా వింకిల్‌మన్ ఆహ్వానించాడు.

బ్రిటన్ రష్యా ఒడంబడిక
సవరణకై సంప్రతింపులు

మాస్కో, ఏప్రిల్ 5: బ్రిటన్ రష్యా ఒడంబడికకు సంబంధించిన సంప్రతింపులు తిరిగి రేపు మంగళవారం ప్రారంభం అవుతవి. అప్పటికి ఇరుపక్షాలవారు ముసాయిదాలను తయారుచేసి సిద్ధంగా ఉంచుతారు. ఈ రెంటినీ పరిశీలించి సవరణలు చేసి ఉభయులకూ సమ్మతంగా ఉండగల ముసాయిదాలను తయారుచేస్తారు. విదేశాంగమంత్రుల సమావేశంగాని సెలాఖరు వరకూ జరిగితే ఒడంబడిక విషయమై ఒక సమాధానం కుదరడానికి వీలుంటుంది. రష్యా తరఫున ప్రధానరాయబారి విషిన్‌స్కీ, ఇతర పనులలో పడిఉన్నందున ఈ రాయబారాలను సాగించడానికి వారికి వ్యవధి లేకుండా ఉంటున్నది.

బ్రిటిష్ కన్సర్వేటివ్‌ల ఎత్తులు
సంస్థానాలతో ఒడంబడిక

లండన్, ఏప్రిల్ 4: బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశపరిపాలనా బాధ్యతను వదులుకొని, అధికారమును పూర్తిగ భారతీయుల పరమొనర్చి 1948 జూన్ మాసము సరికి ఆదేశమునుండి వైదొలగుటకు నిశ్చయించుకొన్నందున బ్రిటిష్ కన్సర్వేటివ్‌లు తమ భవిష్యత్తునుగురించి చాలా ఆందోళన చెందుచున్నారు. భారతదేశములోనూ బర్మాదులయా దేశములలోనూతమ ఆస్తిపాస్తుల అపేక్షల సంరక్షణకై వీరు భారతదేశమున కొన్ని స్థావరముల నేర్పాటుచేసుకొన ప్రయత్నించుచున్నారు. సార్వభౌమత్వము అంతమొందిన అనంతరము స్వతంత్రరాజ్యములుగ ప్రకటించుకొనుటకు తిరువాన్కూరు, హైదరాబాద్, కాశ్మీర్ సంస్థానములు సంకల్పించియున్నవి. అట్టిది జరిగినప్పుడు ఆ సంస్థానములతో బ్రిటిషు కన్సర్వేటివ్‌లు ఒడంబడికలు చేసుకొనగోరుచున్నారు.

ఇది సాధ్యం అయినా కాకపోయినా బ్రిటిషు కన్సర్వేటివ్‌లు మరోపద్ధతిని కూడా విచారిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఫ్రెంచి, పోర్చుగీసు ప్రాంతాలు కొన్ని ఉన్నవి. భారతదేశంపై ఒక కన్ను వేసి ఉంచడానికి వీలుగా తమపు కొన్ని స్థావరాలను ఇవ్వవలసిందిగ బ్రిటిషు కన్సర్వేటివ్‌లు ఫ్రాన్సు, పోర్చుగల్ ప్రభుత్వాలతో రాయబారాలు సాగిస్తున్నారు.

బ్రిటిషు విదేశాంగ కార్యాలయానికీ, ఫ్రాన్సు, పోర్చుగల్ ప్రభుత్వాలకూ కూడా ఈ విషయమై ఉత్తరప్రత్యుత్తరములు జరుగుతూ ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై బ్రిటిషు కన్సర్వేటివ్ పత్రికలు కొన్ని వ్యాసములను ప్రకటించినవి.

మాస్కో సమావేశం
ఏవిషయంపైనా అంగీకారం కుదర్లేదు

మాస్కో, ఏప్రిలు 5: ఇక్కడ ఒక మాసంగా జరుగుతూ ఉన్న విదేశాంగ మంత్రుల సభ ఆకరుఘట్టంలో పడింది. ఈ సమావేశం మరో రెండువారాలకంటే ఎక్కువ జరగదని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. కాని పోయిటు వర్గాల్లో విచారిస్తే మే 1 వరకూ సమావేశం పొగవచ్చునని, మే దినోత్సవ ప్రదర్శనల చూచేందుకు ఒక ప్రత్యేక వేదికను విదేశాంగమంత్రులకూ, వారి సిబ్బందికి ఏర్పాటు చేస్తున్నారనీ తెలుస్తున్నట్లు అమెరికను అసోసియేటెడు ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

సమావేశం ఎన్నాళ్లు జరిగినా పరిష్కారం కావలసిన నాలుగు అంశాలూ పరిష్కారం కావాల్సిన సమస్యలు జర్మనీ భవిష్యద్రాజ్యాంగం, నష్టపరిహారాలు, పరిశ్రమల స్థితి, బొగ్గు ఉత్పత్తి మొదలైన ఆర్థిక విషయం, ఆస్ట్రియా శాంతి ఒడంబడిక, జర్మనీ శాంతిఒడంబడిక విషయమై అనుసరింపవలసిన విధానం.

ఈ నాలుగింటిలో దేనివిషయంలోనూ విదేశాంగ మంత్రులు ఒక సమాధానానికి రాలేకపోయి ఉంటే ఆశ్చర్యపడవలసింది ఏమీలేదు. ఇలాంటివి జరిగితే ఫలితాలు మాత్రం చాలాప్రమాదకరంగా ఉంటవి.

ఆస్ట్రియాఒడంబడికపై డిప్యూటీలసమావేశంలోనూ సమాధానం కుదరలేదు. ఆస్ట్రియాలోని విజయరాజ్యాల ఆస్తులవిషయమై తీవ్రభేదాభిప్రాయాలుకనిపిస్తున్నవి.

ఈ ఆస్తులకు కలిగిన నష్టం విషయంలో ఆస్ట్రియాకు పరిహారం ఇవ్వనవసరం లేదనీ అమెరికా వాదనను రష్యాప్రతినిధి అంగీకరించారు.

పట్టణ వార్తలు
ఇండొనీషియా ప్రతినిధులు

ఇండొనీషియా యువజన ప్రతినిధులు మదరాసునకు 12 వ తేదీవచ్చి 13 వ తేదీ బెజవాడకు పోవుదురు. ఇండొనీషియ సేవనలు యూనియను అధ్యక్షులు కార్యదర్శి, మరొకరితోను యువతీసంఘ కార్యదర్శిని వేరొక యువతితోను మొత్తం ఐదుగురు, వారి దేశంలోని స్వాతంత్ర్యోద్యమంగూర్చి తెలుపుటకు వస్తున్నారని మదరాసు విద్యార్థి సంఘ కార్యదర్శి తెలుపుచున్నాడు.

సూలు వడుకు పోటీ

తేనాంపేట హరిజన పాఠశాల సహాయ ప్రదర్శనమునందు ప్రభుత్వంవారి ఖాదీశాలయందు నూలువడుకు పోటీలు సాయంకాలం 5-30 గంటలకు జరుగును. 16 సంవత్సరములలోపు బాలికలకు 9 తేదీ స్త్రీలకు 11 తే, 16 లోపు బాలురకు 13 తే, పురుషులకు 15 తేదీ 25 నిముసములు వడకాలి, వెంటనే పరిశీలించి బాగా వడికిన వారికి ఆ సాయంకాలమే రూ 25, 15, 10 మూడు బహుమతులు ఒసంగబడును. ఎవరి రాట్నాలు వారు తెచ్చుకోవాలి.

హోమియోపైద్యం

శ్రీ ముక్తేని శ్రీరంగాచార్యులుగారు, (బి) హోమియోపతీ ఆనరరీ డైరక్టరు శ్రీ టంగుటూరి జానకిరాంగారిని రేవ తేదీన దర్శించి హోమియో వైద్య ఫాక్టరీని స్థాపించమని కోరుచు ఒక నివేదిక దాఖలు చేసిరి. డైరక్టరుగారు తగురీతి విచారించి నిర్ణయింతుమనిరి.

మదరాసు రేడియో
ఏప్రిలు 9 తేదీ బుధవారము

(వి. యు. యం. 211 మీ.) ఉ॥7-30 కాకాని వెంకట సుబ్బరాయశర్మ (వీణ) 8-0 ఆంగ్ల మున వార్తలు 8-30 ఎస్. సుబ్బులక్ష్మి మ॥ 12-30 సి. సుబ్రహ్మణ్యపిళ్లై (ఫిడేలు) 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 రికార్డులు. 2-25 యం. యస్. చంద్రశేఖరయ్య 2-45 రికార్డులు. సా॥ 5-30 డి. సూర్యనారాయణ (నాగస్వరం) 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 సి. యస్. లక్ష్మి 7-30 యం. యు. ఏ. సి. కర్నాటిక్ ఆర్కెస్ట్రా రికార్డులు. 7-15 రికార్డులు రా॥ 8-0 బాల్యస్నేహితుడు (తెలుగునాటకం) 8-15 యస్. వి. పార్థసారథి 9-0 ఆంగ్లమున వార్తలు. 9-40 జంత్రసమ్మేళనం 10-0 భావగీతాలు.

మదరాసు 2 ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులోవార్తలు సా॥ 6-30 గ్రామీణులకై తెలుగులో ప్రసారం 7-30 రికార్డులు.

* * *

తిరుచినాపల్లి

సా॥ 5-0 టి. గురురాజప్ప (ఫిడేలు) 7-0 రికార్డులు. రా॥ 8-0 రామకృష్ణన్ 8-30 టి. గురురాజప్ప (ఫిడేలు) 10-0 రికార్డులు.

ప్రకటన

కొబ్బరి నూనె వ్యాపారమునకై గవర్నమెంటు చట్టము ననుసరించి ఆయాజిల్లా కలెక్టర్లు నిర్మించిన (Nominated Dealers and Societies) సహకార సంఘములును, వ్యాపారులును, మా మూలముగా సదరు నూనెను కంట్రోలు ధరలకు పొందగలరు. తత్సందర్భమై మాకు వ్రాసిన యెడల అన్నివిషయములకు తృప్తిపొందగలరు.

C. E. MENON & Co,
Approved Contractors to the Govt of India Supply Dept,
Merchants and Commission Agents
Court Road, Calicut (S. Malabar)

మహోజ్వల ప్రారంభోత్సవము
9-4-47 బుధవారము రాత్రి 9-30 గంటలకు
ప్రో॥ విశ్వనాథరావుగారి
పరశురామ్
లయన్ సర్కస్

1897 నుండి పేరుపొందినది
రోజుకు 2 ప్రదర్శనములు.
10-4-47 నుండి సా॥ 6, రా॥ 9-30.

ఎస్. వి. ఏ. ఏ. వారి గ్రౌండ్సులో (మూర్‌మార్కెట్ వెనుక) మద్రాసు.

మహాసిద్ధి దాతా కవచం

యోగి యోగీశ్వరి కోరినట్లు పంపబడుచున్నవి. లక్షరూపాయలు ఖర్చుపెట్టినా, జీవితము ధారపోసినా, సాధింపలేని పని యీ కవచం ధరిస్తే సాధింపవచ్చును.

అష్టధాతు కవచం... రు 7-12-0
బంగారు కవచం ... రు 15-12-0
జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
SHRI JOGI ASHRAM,
P. O Katrisarai (Gaya).

టెండరు నోటీసు

రాజమహేంద్రవరపు మునిసిపల్ వాటర్ వర్క్సు నిమిత్తము 17/18% 30 టన్నుల అల్యూమినా సల్ఫేట్ సప్లయి చేయుటకు 17-4-47 తేదివరకు అన్ని పనిరోజులలోను, పాయంత్రం 4 గంటలవరకు రాజమహేంద్రవరపు మునిసిపాలిటీ కమిషనరుగారిచే వారి ఆఫీసులో సీలు చేయబడిన టెండరులు తీసికొనబడును. టెండరు రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసి యీ క్రింది పంతకముదారునుండి, టెండరు మరతులను బడయవచ్చును. అంగీకరింపబడిన టెండరుదారుడు, తనపై ఆర్డరువేసిన తేదిమొదలు, మూడునెలల లోపుగ సప్లయి చేయుటను పూర్తిచేయవలెను.

ఎం. ఏ. రహమాన్,
కమీషనర్, రాజమహేంద్రవరము.

మహనకామేశ్వరలేహ్యం
ఇది పేరొందినది, విశ్వాస్యం. విస్తృతిని అక్షయపక్షము లతిమాత్రము మొదలగువారిని అడిగింది. మంచి బలమును వీర్యవర్ధకత్వమును కలిగించుటలో అద్భుతఫలమిచ్చే దివ్యౌషధ తాయము.
కి) తులము రూపాయి రు 2/- కోటీకి ప్రత్యేకము
వి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదవిశారదులు, పెరిగేపి (నెల్లూరుజిల్లా)

మహమ్మద్ ముస్తాఫా హుసేనుగారి
నెక్‌టై బ్రాండ్ జర్దా ఫ్యాక్టరీ
141 హౌరా రోడ్, హౌరా.

MADRAS S. S. L. C. INSTITUTE, MADURA.
(మద్రాసు రాజధానిలో శ్రేష్ఠమైన విద్యానిలయము)
1946 లో స్థాపింపబడినది.
(G. O. Ms. No. 844, Education, 19-2-45 ను అనుసరించి)
విద్యాశాఖవారి ఉద్యోగాధికారులచే మిక్కిలి పొగడబడినది. 1948 సం॥ మద్రాసు, ఆంధ్ర S. S. L. C. పరీక్ష.

Higher Grade ఉపాధ్యాయులు తమ ఇంటివద్దనుండియే S. S. L. C. పరీక్షకు తర్ఫీదు పొందవచ్చును.

1947 S. S. L. C. పరీక్షకు నూర్లకొలది విద్యార్థులు మా విద్యానిలయమున తర్ఫీదు పొంది హాజరగుచున్నారు.

General Education Qualification గాని ఆంగ్లభాషా జ్ఞానము గాని ఎక్కువలేనిచో భయపడవలదు. ఆంగ్ల పాఠములను శ్రేష్ఠపద్ధతులలో తెనుగులోను అరవములోను తెలియజెప్పుదుము. మిగిలిన Subjects అన్నిటిని అరవములోను తెనుగులోను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు గంపుచున్నారు.

Medium of Instruction } అరవము, తెనుగు.

ఈ రెండుభాషలలో దేనియందైనను నేర్చుకొనవచ్చును.

దరఖాస్తులు పంపుకొనుటకు వ్యవధి కాలము ఎక్కువలేయబడినది. } త్వరపడుడు తక్షణము పంపుడు.

దరఖాస్తు ఫారము, Prospectus, వివరాలకై, ఒకరూపాయ M. O. పంపి తెప్పించుకొనుడు. చిరునామాలను చక్కగా వ్రాయుడు.

Director, MADRAS S. S. L. C. INSTITUTE.
123, Thiruparankundram Road,
MADURA.

మార్గో
'ఉష్ణప్రదేశములకు ఆదర్శమైన సబ్బు'

మార్గో సబ్బును నిత్యము వాడుచున్నయెడల చర్మము మృదులపడి, లేతగా నుండును. ఇంతేకాకుండ, మొటిమలు, మచ్చలు, దద్దుర్లు, ఉష్ణప్రదేశములలో నుండువారికి తరచుగా కలుగుచుండు తదితర చర్మవ్యాధులు లేవియును మీ కోలికి రావు. ఉష్ణప్రదేశములకు మార్గో ఆదర్శమైన సబ్బు.

ఇదియొక్కటే అసలు వేపనూనె సబ్బు

CALCUTTA CHEMICAL